అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

aksharakalam@gmail.com
తెలుగు దినపత్రిక

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల
వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు,
యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 198 | 26-08-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా

# అభివృద్ధి చేద్దాం

- తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు
- తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా
- మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే
- ఓయూకు పూర్వ వైభం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు
- నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం
- నరిసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం
- యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ
- ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సిఎం రేవంత్

తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.



## ప్రొ.కోదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తాం

- సుప్రీం కోర్టుకు వెళ్లి పదవిని రద్దు చేయించారు
- ఓయూ పర్యటనలో బిఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్

వివరాలు 2లో..

## ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

- నిలదీస్తారనే భయంతో విద్యార్థుల అరెస్ట్
- సిఎం ఓయూ పర్యటనపై హరీశ్ రావు విమర్శలు

సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ- పర్యటన నేపథ్యంలో విద్యార్థులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు.




వివరాలు 2లో..

## కోదండరామ్‌పై మొసలి కన్నీరు

దమ్ముంటే కొదండను సిఎంను చేయాలి
ఉస్మానియాకు వేయికోట్లు ప్రకటించాలి
బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్





## జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలు

- విపక్షాల తీరును తప్పు పట్టిన అమిత్ షా
- ఆయన అనరోగ్య కారణాలతో రాజీనామా చేశారు
- దీనిపై రాద్ధాంతం చేయడం తగదని షా హితవు

2

ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్ హోమ అరెస్ట్ అంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్రహోంమత్రి అమిత్ షా ఖండించారు.



## మోసం చేయడంలో ఇద్దరూ ఇద్దరే

ఉద్యోగాల పేరుతో టోపీ పెట్టిన మోడీ, రేవంత్
హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతున్న సిఎం
తెలంగాణ భవన్‌లో కెటిఆర్ విమర్శలు

2

దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

## సిఎంకు ఖైరతాబాద్, బాలాపూర్ ఉత్సవ కమిటీల ఆహ్వానం





హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఖైరతాబాద్ గణేష్ అడ్÷-హక్ కమిటీ సభ్యులు కలిసారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో శ్రీ విశ్వశాంతి మహా శక్తి గణపతి-2025 నవరాత్రి ఉత్సవాలకు సీఎంను అడ్÷-హక్ కమిటీ ఆహ్వానించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కూడా కలిశారు. బాలాపూర్ గణేష్ నవరాత్రి వేడుకలకు గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానించింది. కార్యక్రమంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



2 లో..

## దర్యాప్తునకు సహకరించండి

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. దర్యాప్తునకు సహకరించాలని ప్రభాకర్‌రావును ఆదేశించింది.

# ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

### నిలదీస్తారనే భయంతో విద్యార్థుల అరెస్ట్

### సిఎం ఓయూ పర్యటనపై హరీశ్ రావు విమర్శలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ– పర్యటన నేపథ్యంలో విద్యార్థులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజంపై నిషేధాజ్ఞలు విధిస్తారా అని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నదని చెప్పారు ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఇనుప కంచెలు, బ్యారికెడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరు. పోలీసు బలం, బలగంతో విద్యార్థుల నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఉస్మానియా విద్యార్థి, నిరుద్యోగులు సింహాలై గర్జిస్తరు. ఉద్యోగాల పేరిట మీరు చేసిన మోసాన్ని ఎక్కడిక్కడ నిలదీస్తరు. మోసం చేసినందుకు ఉస్మానియా సాక్షిగా విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా రేవంత్ రెడ్డి చేసిందేముందన్నారు. జాబ్‌క్యాలెండర్‌ను జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ–కి వస్తున్న సందర్భంగా విద్యార్థులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక, పిరికిపంద చర్య అన్నారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక్క విద్యార్థి మీద పోలీసు లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరిస్తున్నాం. ఇందుకేనా విద్యాశాఖను, హోం శాఖను మీ వద్ద పెట్టు–కున్నది. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నది. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా... ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలన అని చెప్పి, ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెచ్చిండు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. కేసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇవ్వడం. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా నువ్వు చేసింది ఏముంది రేవంత్ రెడ్డి?. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేసారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేసారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేసారు. 22నెలల్లో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు– తప్పుడు ప్రచారం చేస్తున్నావు. నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నవని మండిపడ్డారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.

# జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలు

### విపక్షాల తీరును తప్పు పట్టిన అమిత్ షా

### ఆయన అనరోగ్య కారణాలతో రాజీనామా చేశారు

### దీనిపై రాద్ధాంతం చేయడం తగదని షా హితవు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్ హోమ అరెస్ట్ అంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్రహోంమత్రి అమిత్ షా ఖండించారు. ఓవార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దీనిపై స్పందించారు. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. అయితే, ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోతున్నారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో (ఐ÷ఎష। ఆసస।ష)లో ఉన్నారంటూ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధన్‌ఖడ్ రాజీనామాపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తాజాగా స్పందించారు. ఈ మేరకు 'హౌస్ అరెస్ట్' వార్తలను తీవ్రంగా ఖండించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యల కారణంగా ధన్‌ఖడ్ రాజీనామా చేసినట్లు– చెప్పారు. 'రాజీనామాకు గల కారణాలను ధన్‌ఖడ్ సాబ్ లేఖలో స్పష్టంగా చెప్పారు. ఆరోగ్య కారణాల రీత్యా ఆయన రాజీనామా చేశారు. ఆయన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తి.. పదవిలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని అనుసరిస్తూ చక్కగా పని చేశారు. ఆయన రాజీనామా గురించి ఎక్కువగా ఊహించుకోవాల్సిన అవసరం లేదు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతిపక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదని అమిత్ షా స్పష్టం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ధన్‌ఖడ్ రాజీనామాతో తదుపరి వీపీగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బీజేపీ ప్రభుత్వం బరిలోకి దింపిన విషయం తెలిసిందే. ఇక విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి ఎంపిక చేశారు. వచ్చే నెల 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛనప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

# దర్యాప్తునకు సహకరించండి ప్రభాకర్‌రావుకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. దర్యాప్తునకు సహకరించాలని ప్రభాకర్‌రావును ఆదేశించింది. ప్రభాకర్ రావు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని సిద్ధార్థ లూథ్రా అన్నారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని చెప్పారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్నీ చెప్తానని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు. ప్రభాకర్ రావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు. ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించడం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా దర్యాప్తునకు హాజరవుతున్నట్లు– ప్రభాకర్‌రావు తరఫు న్యాయవాది శేషాద్రి నాయుడు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌టాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.

# ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేద్దాం

### తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు

### తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా

### మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే

### ఓయూకు పూర్వ వైభం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు

### నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం

### నరిసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం

### యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ

### ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సిఎం రేవంత్





**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండరామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటే రియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. . నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది.. వారి ఉచ్చులో మీరు పడొద్దు.. సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు.. కోదండరామ్ సార్ పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తొలగించారు.. ఇదేం పైశాచిక ఆనందం.. మళ్లీ కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ ఇస్తాం..అని ప్రకటించారు. అపోహలకు లోను కాకండి.. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు..వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారు.. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు.. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి.. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటివారు.. వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు.. వాళ్లు మళ్లీ వస్తే ఉస్మానియా యూనివర్సిటీని ఉండనివ్వరు.. మీ చదువుకు ఏం కావాలో అడగండి.. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ తెలిపారు.

# ప్రొ. కోదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తాం

### సుప్రీం కోర్టుకు వెళ్లి పదవిని రద్దు చేయించారు

### ఓయూ పర్యటనలో బిఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్

ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. గత పదేళ్లలో యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీ–నే అని వివరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు.

# మోసం చేయడంలో ఇద్దరూ ఇద్దరే

### ఉద్యోగాల పేరుతో టోపీ పెట్టిన మోడీ, రేవంత్

### హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతున్న సిఎం

### తెలంగాణ భవన్‌లో కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,**

దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడారు. బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని , ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని జోస్యం చెప్పారు. ఉస్మానియాలో రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. మా ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడానికి తాపత్రయ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. రెండూ దొందూ దొందే. పెట్టు–బడులు, పరిశ్రమలు, విభజన హామీలు – అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు మోసం చేసింది' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోంది. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు ఈ ప్రభుత్వం చేయించడం లేదు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి నీళ్లను దిగువకు పంపించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. గోదావరి నీళ్లు బకనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలని బీజేపీ ప్రభుత్వం రేవంత్‌కు ఆదేశాలిచ్చింది. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టు–కున్నారు. రేవంత్‌పై మాట పడకుండా బీజేపీ కాపాడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# కోదండరామ్‌పై మొసలి కన్నీరు

### దమ్ముంటే కొదండను సిఎంను చేయాలి

### ఉస్మానియాకు వేయికోట్లు ప్రకటించాలి

### బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్

**హైదరాబాద్,**

ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లాడారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ విమర్శించారు. సోమవారం బీఆర్ఎస్ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదండరాం పట్ల రేవంత్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారు. రేవంత్ రెడ్డిని హీరోగా పెట్టి ఆహా నా పెళ్లంట సినిమా తీయాలని ఎద్దేవా చేశారు. ఓయూకు వెయ్యి కోట్లు– ఇవ్వాలన్నారు. కోదండరామ్ సీఎం పదవికి రేవంత్ రెడ్డి కంటే అర్హుడున్నారు. రేవంత్ రెడ్డి సీఎం పదవి నుంచి దిగిపోయి కోదండరామ్ కు సీఎం పదవి అప్పగించాలని సూచించారు. నేను రాజకీయాల్లోకి రియల్ ఎస్టేట్ దందాల కోసం రాలేదన్నారు. నేను ఏ పార్టీలో ఉన్నా ప్రజల కోసం పనిచేశానని స్పష్టం చేశారు. మా కష్టానికి, త్యాగానికి విలువ లేదా? ఎరుకుల బిడ్డ కుర్రా సత్యనారాయణకు ఎమ్మెల్సీ ఇస్తే అడ్డుకున్నారని అన్నారు. మేము కోదండరామ్ ను అడ్డుకోలేదు. మా గొంతుకోయడం కోసం కోదండరామ్ ను రేవంత్ రెడ్డి అడ్డుపెట్టారన్నారు. కోదండరామ్ తో రేపు పొద్దున మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కోదండరామ్ ను నిలబెట్టాలని సవాల్ విసిరారు. కోదండరామ్ ను లిటిగేషన్ లో ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. సీఎం కుర్చీని గౌరవించాలని అంటున్న రేవంత్ రెడ్డి మంత్రి పదవిని, వైస్ ఛాన్సలర్ పదవిని ఎందుకు గౌరవించడం లేదన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అంటే అందరికి ఆత్మీయత ఎక్కువ. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సావాస దోషాలతో రేవంత్ రెడ్డి లైన్‌లో నడుస్తున్నారన్నారు. అప్పులపై స్పీకర్ అబద్దాలు చెప్పారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన రూ.3 లక్షల 50 వేల 520 కోట్లు– అని పార్లమెంటులో కేంద్రమంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపి స్పీకర్ ప్రసాద్ కుమార్ సీఎం కావాలన్నారు. పార్లమెంట్‌లో రఘునందన్ రావు అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి అప్పులపై సమాధానం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ కోసం యాదయ్య, శ్రీకాంతాచారి ఆత్మబలిదానా లు చేసుకుంటే రేవంత్ మాత్రం చంద్రబాబు నాయుడు సంకలో ఉన్నారని ఎద్దేవా చేశారు. నేను కుమార్‌ను ఓయూ వైస్ ఛాన్సలర్ ను చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. దీంతో రేవంత్ రెడ్డి ఫ్యూడలిజం, భూస్వామ్య మనస్తత్వం బయటప డిందన్నారు. ఓయూలో కాళేశ్వరం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు . జీవో 29 పేరు మీద రేవంత్ రెడ్డి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు. కోర్టుల్లో ఉన్న అంశాల గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. కోర్టులను, కోర్టు తీర్పులను రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని సీఎం చేసేందుకు నిరుద్యోగులు బస్సులు వేసుకుని రాష్ట్రం మొత్తం తిరిగారు. 60వేల ఉద్యోగాలు రేవంత్ రెడ్డి గుర్తించిన ఉద్యోగాలా? సృష్టించిన ఉద్యోగాలా? అని ప్రశ్నించారు. హెచ్‌సీయూలో రేవంత్ రెడ్డి చంపింది ఏనుగులు, సింహాలను కాదు జింకలు, నెమళ్లను చంపారన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డికి భయం మొదలైంది. ఉస్మానియా భూములను బీఆర్ఎస్ ప్లాట్లు– చేసుకుని అమ్ముకుంటారని రేవంత్ రెడ్డి అంటున్నారు. గచ్చిబౌలి భూములను ప్లాట్లు– చేసి అమ్ముకున్నది ఎవరో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఓటరుతో ఆధార్ నమోదు చేయాలి

## బోగస్ ఓట్ల ఏరివేత పక్కాగా సాగాలి

**న్యూఢిల్లీ,**

ఓటర్‌ను ఆధార్‌తో నమోదు చేయించే ప్రక్రియ జరక్కపోవడం, దానిని తప్పనిసరి చేయక పోవడంతో ఓటర్ల జాబితా ఎప్పుడూ గందరగోళానికి, విమర్శలకు గురవుతోంది. బీహార్ వ్యవహారంలో ఇది విమర్శలకు దారితీసింది. ఓట్ల నమోదు, తొలగింపు ప్రక్రియ అభిసు పాలయ్యింది. చివరకు సుప్రీం జోక్యం చేసుకునే పరిస్తితి వచ్చింది. విపక్షాలు ఆందోళనతో పార్లమెంట్‌ను స్తంభించ చేశాయి. ఈ క్రమంలో పక్కా ఓటరు నమోదు ప్రక్రియ అన్నది సవాల్‌గా తీసుకోవాలి. గతంలో ప్రతి ఒక్కరి ఫోన్‌లకు ఆధార్ నమోదు కోసం మెసేజ్‌లు వచ్చాయి. దీంతో ఓటరు కార్డుతో ఆధార్ నమోదు ద్వారా బోగస్ ఓట్లను అరికట్టాలని అధికారులు నిర్ణయించారు. ఒక వ్యక్తి ఒకే ఓటు హక్కు ఉండాలనేది ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ఆధార్ నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించినా అది ముందుకు సాగలేదు. ఓటరు జాబితాను పక్కాగా రూపొందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపినా, బీహారల్‌లో విమర్శల పాలయ్యింది. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్ ద్వారా డబుల్ ఓట్లు కలిగిన వారిని గుర్తించి జాబితాను రూపొందించవచ్చు. జాబితా సిద్ధం కాగానే జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఇచ్చి వాటిని తొలగించేయాలి. ఇలా ప్రతి జిల్లాలో చర్యలు చేపట్టడం ముఖ్యం. దేశం యావత్తూ ఓట్ల నమోదు,ఆధార్ అనుసంధాన ప్రక్రియ కొనసాగితే పంచాయితీ ఉండదు. చాలామంది నివాసాలు మారడంతో రెండు, అంతకుమించి చోట్ల ఓటుహక్కు ఉంటోంది. కొంతమంది పిల్లల చదువు, ఉద్యోగరిత్యా పట్టణాల్లో నివాసం ఉంటున్నారు. సొంత గ్రామాల్లో ఓటు హక్కుతో పాటు నివాసం ఉంటున్నచోట సైతం వీరు ఓటు హక్కు వినియోగంచు కుంటున్నారు. దీంతో గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు మున్సిపాల్టీ ఎన్నికల్లో సైతం ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఇలాంటి వాటిని నివారించడానికి ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టాలి. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్‌తో ఇటువంటి వాటికి చెక్ పెట్టే అవశం ఉంది. రెండు చోట్ల ఒకే ముఖ కవలికలు ఉంటే కొత్తగా వచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతో అధికారులు వీరిని గుర్తించవచ్చున్నారు. ఇలా రెండుచోట్ల ఓటుహక్కు ఉన్న వారందరినీ గ్రామాలు, వార్డుల వారీగా గుర్తించవచ్చు. ఇలా రెండేసి ఓటరు జాబితాలో ఉన్న వారిని ఒక చోట ఓటు హక్కు తొలగించేందుకు ఏర్పాట్లు చేయాలి. అలాగే ఇతరరాష్టాల్లోక్రూడా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఎలాంటి అవకాశం లేకుండా అధికారులు పక్కాగా చర్యలు తీసుకోవాలి. ఓటరుకార్డు ఉన్న వారు ఫారం-6లో పూర్తి వివరాలు నింపి సంబంధిత బీఎల్‌వోలకు అందజేస్తే వాటిని క్రోడీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. నమోదు చేసిన వెంటనే ఓటరు ఫోన్‌కు మెసేజ్ వస్తుంది. వీటితో పాటు డబుల్ ఓటరు కార్డులున్న వారికి ఇప్పటికే సమాచారం అందించి తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తారు.

# మేలుకోరే వారే నిస్వార్థులు

## (ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల**

మంచి చెప్పేవారే మనవారు. మన మేలుకోరేవారు నిస్వార్థపరులు. మనం చెడిపోతే సంతోషించేవారు స్వార్థపరులు. ఇలాంటివారిలోనే అహంకారం నిండి ఉంటుంది. ఫల్గుణుడు, శ్రీకృష్ణుడు ఎంతోకాలం సన్నిహితులుగా మెలిగారు. రణరంగం మధ్యలో రథాన్ని నిలిపి గీతను బోధిస్తున్నప్పుడు పార్థసారథి తన చెలికాడే కదా... ఈయన చెప్పేది తానెందుకు వినాలని క ౌంతేయుడు భావించి ఉంటే బహుశా మహాభారత -యుద్ధం సంభవించేదే కాదేమో! ధీరులు అం టే కండబలం ఉన్నవారు కానేకాదు. సమర్థులై, వివేకం కలిగినవారే ధీరులు. సమర్థత ఉ ంటే కార్యసాధకులవుతారు. అశోకుడి జీవిత చరిత్ర గమనిస్తే చకితులం అవుతాం. కండ బలం కన్నా అతడి మస్తిష్కం గొప్పది. అందువల్ల అతడెన్నో యుద్ధాలను జయించగలిగాడు. అతడి బలహీనత రాజ్యకాంక్ష. ఆలోచనలు మాత్రం గొప్పవి. జయాపజ యాలు ఇహానికి సం బంధించినవని శాంతిలోనే ధర్మం ఉందని గ్రహించాడు. అందుకే కళింగ యుద్ధంలో విజయం సాధించిన అనంతరం వివేకం మేలుకొని గౌతమ బుద్ధుడు చెప్పిన పథంలో నడిచాడు.

# తిరుపతిని మెగాసిటీగా మార్చే యత్నం

## మీడియా సమావేశంలో మంత్రి నారాయణ

**తిరుపతి,**

తుడా టవర్స్‌ను జూన్ ఆఖరు నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎపి పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. తిరుపతిని మెగాసిటీగా మార్చేందుకు యత్నిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వంలో నిర్మాణాల అనుమతి విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా టౌన్‌ఎ÷-లానింగ్ నిబంధనలను సరళతరం చేశాం. నిబంధనలు పాటిస్తూ నిర్మాణాలు చేసుకుంటే అందరికీ మంచిది.తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో క్రమపద్ధతి లేకుండా టౌన్ ప్లానింగ్ చేశారని విమర్శించారు. ఓ పట్టణంలో ఇంటింటి సర్వే చేపట్టగా.. లేఔట్స్, భవనాలు ఇష్టమొచ్చినట్లు నిర్మించినట్లు- అందులో తేలిందన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌కు అవకాశం ఇవ్వాలని కోరామన్నారు. టీ-డీఆర్ బాండ్లు రాష్ట్రంలో ప్రధాన సమస్య. తణుకులో రూ.50 కోట్ల విలువైన బాండ్లను రూ.750 కోట్లకే జారీ చేశారు.. తిరుపతిలో 1077 బాండ్లు వచ్చాయి. వీటిలో 709 మంజూరు చేశారు.. ఇంకా 368 పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో న్యాయపరమైన సమస్యలతో 59 ఉన్నాయి. రాష్ట్రంలో విశాఖ, గుంటూరు, తిరుపతిలో ఎక్కువ టీ-డీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని వీలైనంత తొందరగా క్లియర్ చేస్తాం‘ అని మంత్రి నారాయణ తెలిపారు.

# భారీ వర్షాలకు తావి నదికి వరదలు

## పాక్‌ను అప్రమత్తం చేసిన భారత్

న్యూఢిల్లీ,

భారీ వర్షాల కారణంగా జమ్ముకశ్మీర్‌లోని తావి నది ఉప్పొంగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. అదే జరిగితే పాకిస్థాన్‌లో వరదలు సంభవించే ముప్పు ఉంది. దీంతో ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ పాక్ అధికారులకు దీనిపై సమాచారం ఇచ్చినట్లు ఆ దేశంలోని జియో న్యూస్, దిన్యూస్ ఇంటర్నేషనల్ వంటి మీడియాల్లో కథనాలు వచ్చాయి. భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. వరదలపై దాయాదిని న్యూదిల్లీ అలర్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కొన్ని మీడియా కథనాలను ఉటంకిస్తూ ..ఇరు దేశాల మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం అమలు నిలిచిపోయినప్పటికీ.. వరదలపై పాక్ ను భారత్ అప్రమత్తం చేసి మానవత్వాన్ని చాటుకుంది. అంతకుముందు ఇలాంటి సమాచారాన్ని సింధూ నది జలాల ఒప్పంద కమిషనర్ పంచుకునేవారు.ఇప్పుడు దౌత్య కార్యాలయం పాక్‌ను అప్రమత్తం చేసినట్లు- ఆ కథనాలు పేర్కొన్నాయి. భారత్ అందించిన సమాచారంతో పాక్ యంత్రాంగం తమ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసినట్లు- తెలిపాయి. అయితే, దీనిపై భారత్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో దాయాదిపై తీవ్రంగా మండిపడిన భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 1960 నుంచి ఇరు దేశాల మధ్య అమల్లో ఉన్న సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్‌లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలు సంభవించాయి. జూన్ 26 నుంచి ఇప్పటివరకు 780 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. మరో వెయ్యి మందికి పైగా గాయపడ్డారు.

# బిజెపిలో కొత్త తరానికి ప్రాధాన్యం

## రాంమాధవ్‌కు అవకాశ దక్కేనా?

**న్యూఢిల్లీ,**



భారతీయ జనతాపార్టీ ఇప్పుడు కొత్త రూపు సంతరించుకుంటోంది. నవతరం ముందుకు రావడంతో సిద్ధాంతపరమైన నిబద్దతలకు అవకాశం లేని కొత్త తరం దూసుకు వస్తోంది. అధికారమే పరమావధిగా ఇందులోని నేతలు ఆరాటపడుతున్నారు. అధికారం చేపట్టిన గత పదకొండేళ్లుగా మోడీ ద్వయం ఇక పార్టీలో తమకు తిరుగులేని విధంగా చేసుకున్నారు. విధాన నిర్ణయాలన్నీ ఇప్పుడు కేవలం మోడీ ద్వయం కనుసన్నల్లోనే సాగుతున్నాయి. ఈ క్రమంలో ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాధాకృష్ణన్ ఎంపిక చేశారు. ఇదో రకంగా ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో జరిగిన వ్యవహారంగా చూడాలి. అలాగే ఇప్పుడు బిజెపి అధ్యక్ష బాధ్యతలు ఎవరికి కట్టబెడతార్నది చూడాలి. మోడీ అనుయాయులకా లేక, పార్టీని నమ్ముకున్న వారికా అన్నది తెలియాలి. ఇప్పటికే అధ్యక్ష పదవిని పూర్తి చేసుకున్న నడ్డా స్థానంలో ఎవరన్నది తేలడం లేదు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల కారణంగా నడ్డాను కొనసాగించారు. రాధాకృష్ణన్ లాగా ఇప్పుడు కొత్త తరం ఎవరైనా వస్తారా అన్న చర్చ సాగుతోంది. తెరవెనక్కి పోయిన రాంమాధవ్ లాంటి వారిని మళ్లీ ముందుకు తీసుకుని వస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. ఆయన సమకాలీన వ్యవస్తలపై బాగా పట్టు ఉండడంతో పాటు, ఆర్ఎస్ఎస్ మనిషి. అయితే ఏదైనా మోడీ ద్వయంను కాదని ఏ ఒక్క నిర్ణయం కూడా జరగడం లేదు. అంతేగాకుండా పాతతరం నేతలకు మెల్లగా ఉద్వాసన పలికారు. ఈ క్రమంలో ఇప్పటికే అద్వానీ ఇంటికే పరిమితం అయ్యారు. ఆయనకు కనీసం రాష్ట్రపతి పదవి కూడా కట్టబెట్టకుండా కక్ష తీర్చుకున్నారు. అలాగే మురళీమనోహర్ జోషి, సుమిత్రా మహాజన్ లాంటి వారు దూరంగా ఉన్నారు. సుష్మాస్వరాజ్, అరుణ్ జైట్లీ లాంటి వారు గతించారు. ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేయడంతో వెంకయ్య నాయుడు ఇక పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన లేకుండా అయ్యారు. ఇక మిగిలిందల్లా..రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే. ఇప్పటికే శతృఘ్న సిన్హా, యశ్వంత్ సిన్హాలు బయటకు పోయారు. అరుణ్ శౌరి లాంటి వారు అడ్రస్ లేదు. మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కూడా కేంద్ర పార్టీలో ప్రమేయం లేకుండా పోయింది. ఈ క్రమంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు ఈ దఫా వరకు మంత్రులుగా కొనసాగుతారు. తరవాత వీరు కూడా పార్టీకి దూరం కావడం ఖాయమని గుర్తించాలి. ఇప్పటికే పార్టీలో వీరికి పెద్దగా ప్రాధాన్యం లేదు. ఈ క్రమంలో పార్టీ పునర్వ్యవస్తీకరణ తీరు చూస్తే మనకు వారి వ్యూహం అర్థం కాగలదు. దేవేంద్ర ఫడ్నవీస్‌కు స్థానం కల్పించడం మహారాష్ట్ర ప్రాధాన్యత తెలియచెబుతోంది. రాష్ట్రస్థాయిని దాటి వేగంగా జాతీయ స్థాయికి ఎదిగిపోతున్న యోగి ఆదిత్యనాథ్‌కు అడ్డుకట్టవేయాలంటే మరో ఠాకూర్ నాయకుడు ఉండాల్సిందే కదా అని కొందరు అంటున్నారు. పార్టీలోని మిగతావారంతా మోదీ, అమిత్ షా తరువాతేనని ఈ మార్పు చేర్పులతో స్పష్టం చేయదల్చుకున్నారు. ఆయా రాష్టాల్లో పార్టీ రాజకీయ ప్రయోజనాలను నిలబెట్టు కుంటూనే పార్టీలో తమ పట్టును మోడీ, అమిత్ షాలు నిలుపుకున్నారు. కర్ణాటక నుంచి యడియూరప్పను కేంద్ర కమిటీలోకి తీసుకున్నారు. అలాగే, మధ్యప్రదేశ్ చౌహాన్‌ను తప్పించే క్రమంలో కేంద్రమంత్రి మంత్రి మండలిలోకి తీసుకున్నారు. పార్టీకి కొత్తరక్తం అవసరం కంటే, పాతతరాన్ని వదిలించుకొనే లక్ష్యం కనిపిస్తోంది. యూపిలో యోగి ఆదిత్యనాథ్ విజయంతో, రేపు మోదీ వారసుడు అంటూ ప్రచారం సాగింది. ఈశాన్యం నుంచి శర్బానంద్ సోనోవాల్ ఎంపిక వెనుక కూడా రాజకీయాలు ఉన్నాయి. సోనోవాల్‌కు స్థానం కల్పించడమంటే అసోం సిఎం శర్మను హద్దుల్లో ఉంచడం కోసమే అని అర్థం చేసుకోవాలి. ప్రతీ ఎన్నికనూ ఓ మహాయుద్ధంగా భావించే మోదీ ద్వయం ఇప్పుడు బిజెపి అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో ఎవరిని తెరపైకి తెస్తారన్నది చూడాలి.

# భారత్ అమెరికా రాయబారిగా సెర్గియో గోర్

## భారత్‌తో గిల్లి కజ్జాలు కోరుకుంటున్న ట్రంప్

**న్యూఢిల్లీ,**



భారత్‌తో గిల్లి కజ్జాలనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోరుకుంటున్నారు. సుంకాల పెంపు, వీసాలపై కఠిన నిబంధలను ఇలా ఒక్కో చర్య ట్రంప్ భారత వ్యతిరేకతను చాటాయి. తాజాగా మరో దుందుడుకు చర్యకు పూనుకున్నారు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు భారత్-అమెరికా సంబంధాలను తీవ్రస్థాయిలో దెబ్బతీస్తున్నాయి. తాజాగా అత్యంత వివాదాస్పదమైన వ్యక్తుల్లో ఒకరైన సెర్గియో గోర్‌ను భారత్ అమెరికా రాయబారిగా, దక్షిణ, మధ్య ఆసియాలో పర్యవేక్షకుడిగా నియమించడం దౌత్యవర్గాలను షాక్‌కు గురిచేసింది. ఒకప్పుడు భారత్ తీవ్రంగా వ్యతిరేకించిన పనినే ట్రంప్ బలవంతంగా చేశారు. 38 ఏళ్ల గోర్‌పై ట్రంప్‌నకు విపరీతమైన నమ్మకం ఉంది. ఇతడు చెప్పిన మీదటే నాసా చీఫ్ నియామకాన్ని చివరి నిమిషంలో మార్చేశారు. 2009లో బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కూడా భారత-పాక్-అఫ్గానిస్థాన్‌ను ఒకే పాలసీ కిందకు తెచ్చేందుకు యత్నించారు. నాడు రిచర్డ్ హోల్‌బ్రూక్‌ను ఈ ప్రాంతం మొత్తానికి ప్రత్యేక రాయబారిగా నియమించారు. అయితే.. నాటి భారత విదేశాంగ మంత్రి ప్రణబ్ ముఖర్జీ దీనిపై అమెరికా రాయబారి డేవిడ్ మల్‌ఫోర్డుకు తమ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ చర్య భారత్‌కు ఆమోదయోగ్యం కాదన్నారు. దీంతో నాడు బ్రూక్‌ను పాక్-అఫ్గానిస్థాన్‌కు మాత్రమే పరిమితం చేసినట్లు- వికీలీక్స్‌లో బహిర్గతమైన పత్రాల్లో తేలింది. ఇప్పుడు ట్రంప్ భారత్‌కు నచ్చని అటువంటి చర్యే తీసుకొన్నారు. శ్వేతసౌధంలో ట్రంప్ వ్యక్తిగత కార్యదర్శి హోదాలో అమెరికా ప్రభుత్వంలో ఏకంగా 4,000 నియామకాలు చేశారంటే.. గోర్ పరపతిని అర్థం చేసుకోవచ్చు. మస్క్ దోస్త్ జరేడ్ ఇస్సాక్‌మన్ నాసా చీఫ్‌గా తొలుత ప్రకటించారు. ఆయన నామినేషన్ ఆమోదం కోసం సెనేట్‌కు పంపే సమయంలో మస్క్-ట్రంప్ మధ్య విభేదాలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. అదే సమయంలో ఇస్సాక్‌మన్ డెమోక్రాట్లకు ఎన్నికల్లో నిధులు సమకూర్చినట్లు- గోర్ నుంచి అధ్యక్షుడికి సమాచారం వెళ్లింది. దీంతో డోజ్ అధిపతిగా మస్క్ చివరి రోజున.. నాసా చీఫ్ పదవి నుంచి ఇస్సాక్‌మన్ పేరును ట్రంప్ తొలగించారు. ఈ నేపథ్యంలో గోర్‌ను 'పాము'గా అభివర్ణిస్తూ మస్క్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇక సెనెట్‌లో ఆమోదముద్ర పడితే గోర్ భారత్‌కు రావడం ఖాయమవుతుంది. ఇది కూడా అంత ఈజీ ఏమీ కాదు. బైడెన్ ప్రభుత్వం నియమించిన ఎరిక్ గార్సెట్టీకి సెనెట్ ఆమోద ముద్ర వేయడంలో తీవ్ర జాప్యం చేసింది. దీంతో ఆయన చివరి రెండేళ్లు మాత్రమే భారత్‌లో పనిచేశారు. గోర్‌నియామకంపై భారత్‌లో మిశ్రమ స్పందన వస్తోంది. విదేశీ వ్యవహారాల నిపుణుడు, మాజీ దౌత్యవేత్త కన్వల్ సిబల్ స్పందిస్తూ భారత్‌లో నియమించిన దౌత్యవేత్తను దక్షిణ, మధ్య ఆసియాకు ప్రత్యేక దూతగా నియమించడం ఇదే తొలిసారి అన్నారు. పాకిస్థాన్ సహా పొరుగుదేశాలతో భారత్‌కు ఉన్న సంబంధాలను అతడు గమనిస్తాడన్నది వాస్తవమని పేర్కొన్నారు. అయితే.. ఈ చర్య భారత్, పాకిస్థాన్‌ను ఒకేగాటన కట్టినట్లవుతుందని.. ఇలాంటి అమెరికా వైఖరిని న్యూదిల్లీ గతంలో తీవ్రంగా వ్యతిరేకించిందన్నారు. అంతేకాదు.. ఇక భారత్-అమెరికా సంబంధాల్లో ఇండో-పసిఫిక్ ప్రాధాన్యం కనుమరుగవుతుందని చెప్పారు. మరో మాజీ దౌత్యవేత్త నిరుపమారావ్ కూడా ట్రంప్ ఉద్దేశాలను ప్రశ్నించారు. ఈ నియామకం భారత్-అమెరికా సంబంధాలను దెబ్బతీస్తుందన్నారు. గోర్ దౌత్యవేత్త కాకపోవడం, భారత్, దక్షిణాసియాలో అతడికి అనుభవం లేకపోవడం ఇబ్బందికరమన్నారు. కేవలం వీరవిధేయతే ఏకైక అర్హతన్నారు. అధ్యక్షుడి అజెండాను ముందుకుతీసుకెళ్లడానికే అతడిని నియమించారన్నారు. అది భారత్‌తో సంబంధాలను బలోపేతం చేస్తుందని చెప్పలేమన్నారు. అమెరికా అనుసరించే పాక్-అఫ్గాన్ పాలసీతో భారత్‌ను కూడా కలపడం ఇబ్బందికరమే అని తెలిపారు. వ్యక్తిగతంగా తనకు అత్యంత సన్నిహితుడైన వ్యక్తిని భారత్‌లో నియమించి ట్రంప్ నుంచి మోదీ ప్రభుత్వానికి బలమైన సంకేతాలు వెళ్లాయని అనుకునేలా చేసతున్నారు. అధ్యక్షుడి నుంచి వచ్చే అభ్యంతరాలు, ఇతర సందేశాలపై భారత్ కూడా తీవ్రంగా పరిగణించి.. చర్చలు జరపాల్సిన అవసరం ఉంటుంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ఇల్లు ఇచ్చగొట్టి ఇచ్చంపల్లా?

కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన తర్వాత గత ఆరేడేండ్లలో వరుసగా భారీ వర్షాలు ఎగువ గోదావరి క్యాచ్‌మెంట్ ఏరియాలో కురుస్తున్నందువల్ల శ్రీరాంసాగర్ జలాశయంలోకి పూర్తిస్థాయిలో నీళ్లు చేరుకున్నాయి. దీనితో 'కాళేశ్వరం అవసరమే లేద'నే వితండవాదం ప్రచారమవుతున్నది. రాష్ట్రంలో సాగునీటి చరిత్ర, పరిస్థితులపై ఏ మాత్రం అవగాహన, అధ్యయనం, లేనివారే ఇలాంటి వాదనలను ముందుకుతెస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, నిజాంసాగర్ ప్రాజెక్టుల గేట్లు ఎత్తి యాభై ఏండ్లలో ఎన్నిసార్లు నదిలోకి నీళ్లను వదిలారు. వరుస కరువుల వల్లనే కదా ఉపాధి లేక ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున వలసలు మొదలైనాయి? ఈ కరువు వల్లనే కదా వేలాదిగా యువకులు నక్సలైట్లుగా మారింది?కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం వ్యయంలో రీ-ఇంజినీరింగ్ చేసిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, పంపులు, సబ్‌స్టేషన్ల ఖర్చు 10-12 శాతం కూడా కాదు. తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నప్పుడు, ఎగువ గోదావరి నుంచి వరద రానప్పుడు, ముఖ్యంగా వర్షాకాలం నాట్ల కోసం అవసరమైన నీటిని నిల్వ చేసుకోవడానికి, వేసంగి పంటలకు నీరందించడానికి, గోదావరిలో తెలంగాణ వాటా జలాల పూర్తి వినియోగానికి, పాత ప్రాజెక్టుల క్రింది సుమారు 19-20 లక్షల ఎకరాల స్థిరీకరణకు ప్రాజెక్టుల రీ-ఇంజినీరింగ్ కేసీఆర్ ప్రభుత్వం చేపట్టింది. 1979లోనే బచావత్ అవార్డు ద్వారా ఉమ్మడి రాష్ట్రానికి లభించిన 1480 టీఎంసీలలో నాలుగింట మూడువంతుల నీరు తెలంగాణ ప్రాంతం లో వినియోగించుకునే అవకాశం ఉన్నా ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలోని కొన్ని వాగులపై మాత్ర మే నాటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించాయి తప్ప ప్రధాన గోదావరిపై శ్రీరాంసాగర్ దిగువన ఒక ఎల్లంపల్లి తప్ప మరే బ్యారేజీ గానీ, డ్యాంను కానీ నిర్మించే ప్రయత్నం చేయలేదు. దీనికి కారణం గోదావరి డెల్టాలోని 13 లక్షల ఎకరాల ఆయకట్టుకు ఖరీఫ్, రబీ పంటలకు అవసరమైన స్టోరేజీ లేక తెలంగాణలోని వాగుల నుంచి,, ప్రాణహిత నుంచి వచ్చే నీటిని మళ్లించుకుపోవాలనే కోస్తాంధ్ర దురాలోచనే. 2001లో తెలంగాణ ఉద్యమ ఫలితంగా 38 టీఎంసీలతో దేవాదుల ప్రాజెక్టు మొదలుపెట్టినా గోదావరిపై బ్యారేజీ నిర్మాణం చేపట్టలేదు. బొందలో నుంచే నీటిని ఎత్తిపోసుకోమని సూచించారు అప్పటి సీఎం చంద్రబాబు. ఒకవైపు తెలంగాణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నా దేవాదుల ప్రాజెక్టు పనులు వేగవంతం చేయలేదు, కేసీఆర్ పాలనలోనే దీని క్రింది ఆయకట్టుకు తొలిసారి నీరందింది. కేసీఆర్ ప్రభుత్వం చేసిన ప్రాజెక్టుల రీ-ఇంజినీరింగ్ ఫలితంగానే మొట్టమొదటిసారి గోదావరి జలాల్లో సంపూర్ణ వాటా (968 టీఎంసీల)ను వినియోగించుకునే అవకాశం ఏర్పడింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని 7 లింకుల్లోని 28 ప్యాకేజీల ద్వారా 18,25,700 ఎకరాల కొత్త ఆయకట్టు 18,75,000 ఎకరాల ప్రాత ప్రాజెక్టుల (సింగూరు, నిజాంసాగర్, ఘణపురం ఆనికట్, శ్రీరాంసాగర్ వరద కాల్వ, మొదటి, రెండవ దశ, అప్పర్ మానేరు, ఎల్లంపల్లి, చెరువుల క్రింది) స్థిరీకరణతో పాటు చెన్నూరు ఎత్తిపోతల పథకం (లక్ష ఎకరాలకు పైగా ఆయకట్టు) వంటివి మరెన్నో చేపట్టే అవకాశం కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాధ్యమైంది. ప్రధాన గోదావరి నదిలో మణుగూరు సీతమ్మసాగర్ నుంచి ఖానాపూర్ సదర్‌మాట్ బ్యారేజీ బ్యాక్ వాటర్ వరకు 312 కిలోమీటర్ల దూరం సుమారు 100 టీఎంసీలు, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, సింగూరులో 100 టీఎంసీలు మల్లన్నసాగర్, కొండ పోచమ్మ, మిడ్ మానేరు, ఎల్లంపల్లి, అనంతసాగర్, రంగనాయకసాగర్, బస్వాపూర్, చెరువులు, ఇతర జలాశయాల్లో కలిపి మరో 100 టీఎంసీలకు పైగా మధ్య గోదావరి ప్రాంతంలో గోదావరి జలాలను నిల్వ చేసుకునే అవకాశం కాళేశ్వరంలోని వివిధ విభాగాల ద్వారా ఏర్పడింది. ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ ప్రభుత్వం సుమారు రూ.30 వేల కోట్ల అదనపు ఖర్చుతో మూడో టీఎంసీ ఎత్తిపోతలకు కాళేశ్వరం నుంచి ఏ ర్పాట్లు చేసింది. దాదాపు పనులన్నీ పూర్తయ్యాయి. మేడిగడ్డకు దిగువన గోదావరి నదిపై సమ్మక్క బ్యారేజీ నిర్మాణాన్ని ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద కేసీఆర్ ప్రభుత్వం నిర్మించింది. దేవాదుల ప్రాజెక్టుకు అవసరమైన 38.18 టీఎంసీల నీటిని ఎత్తిపోసి (3 దశల్లో) 5,57,654 ఎకరాలకు సాగు నీరందించే అవకాశం ఈ సమ్మక్క బ్యారేజీ ద్వారా సాధ్యమైంది. దీనిలో 7 టీఎంసీలను నిల్వ చేయవచ్చు. వై.ఎస్ 2009 ఎన్నికలకు ముందు కంతనపల్లి వద్ద ఇదే బ్యారేజీకి శంకుస్థాపన చేసినా తట్టెడు మన్ను తీయలేదు. కేసీఆర్ ప్రభుత్వం రికార్డు టైం మూడేండ్లల్లో ఈ బ్యారేజీని నిర్మించింది. కాంతనపల్లి వద్ద బ్యారేజీని నిర్మిస్తే 12 ఆదివాసీ గ్రామాలు, 11 వేల ఎకరాల ఆదివాసీ భూములు ముంపునకు గురవుతాయని భావించిన కేసీఆర్ ప్రభుత్వం ఈ బ్యారేజీని 20 కిలోమీటర్ల ఎగువన గల తుపాకులగూడెంకు మార్చి రీ-డిజైన్ చేసింది. దీనివల్ల ఏ గ్రా మం గానీ, ఒక్క ఎకరం గానీ ముంపు లేదు. పైగా కంతనపల్లి బ్యారేజీలో ముంపునకు గురవుతుందనుకున్న ఆయకట్టుకు సాగు నీరందించే అవకాశం ఏర్పడింది. సమ్మక్క బ్యారేజీ నుంచి శ్రీరాంసాగర్ రెండవ దశ ఆయకట్టు 4,40,000 ఎకరాలకు నీరందించే అవకాశం ఏర్పడింది. కాకతీయులు నిర్మించిన రామప్ప, గణపురం, లక్నవరం, పాకాల వంటి పెద్ద చెరువుల కింద ఆయకట్టు స్థిరీకరణ, కొత్త ఆయకట్టు కల్పన సాధ్యమైంది. సమ్మక్క బ్యారేజీకి దిగువన దుమ్ముగూడెం పాత ఆనికట్‌కు కొద్దిగా ఎగువన సీతమ్మసాగర్ ప్రాజెక్టును ప్రారంభించింది కేసీఆర్ ప్రభుత్వం. జలయజ్ఞంలో భాగంగా 2005లో అప్పటి సీఎం వైఎస్ చేపట్టిన రాజీవ్-దుమ్ముగూడెం, ఇందిరాసాగర్ ప్రాజెక్టులకు రీ-ఇంజినీరింగ్ అవసరమైం ది. రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా ఇందిరాసాగర్ రుద్రమకోట ప్రాజెక్టు ప్రాంతం (7 మండలాలు) ఆంధ్రలో కలపడం వల్ల సమీకృత సీతారామ ప్రాజెక్టుకు 2018, ఫిబ్రవరి 16న కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం చాలావరకు పూర్తయింది. 6,74,000 ఎకరాలకు సాగునీటిని వివిధ దశల ఎత్తిపోతలు, ప్రవాహ కాల్వల ద్వా రా అందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టుకు రీ-డిజైనింగ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 27.72 టీఎంసీల వినియోగంతో 3,33,000 ఎకరాలకే నీరందించాలని రాజీవ్-దుమ్ముగూ డెం, ఇందిరాసాగర్-రుద్రమకోట ప్రాజెక్టులను ప్రారంభించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా కిన్నెరసాని వన్యప్రాణి నివాస ప్రాంతంలో 18 కిలోమీటర్ల కాల్వ నిర్మించడానికి అనుమతులు కూడా ఆటంకంగా మారడం, 27.72 టీఎంసీలను వినియోగించాల్సిన ప్రాజెక్టులలో కేవలం 1.2 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం మాత్రమే అదనంగా కల్పించడం తదితర కారణాల వల్ల ఈ ప్రాజెక్టును రీ-డిజైనింగ్ చేసింది కేసీఆర్ ప్రభుత్వం. సమగ్ర సీతారామ ఎత్తిపోతల పథకంలో 36.57 టీఎంసీల నీటిని గోదావరిలో నిల్వ చేయడంతో పాటు ఈ ప్రాజెక్టులో అంతర్భాగమైన చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని కూడా 12.38 టీఎంసీలకు పెంచింది. గోదావరిలో ం47.50 మీటర్ల ఎత్తున గల దుమ్ముగూడెం నుంచి ం523.60 మీటర్ల ఎత్తున ఉన్న సింగూరు డ్యాం వరకు, ఛత్తీస్‌గఢ్-ఏపీ సరిహద్దులోని భద్రాది కొత్తగూడెం జిల్లా నుంచి మహారాష్ట్ర-కర్ణాటక సరిహద్దు వరకు విస్తరించిన మొత్తం తెలంగాణ ప్రాంతంలోని సుమా రు 60-70 లక్షల ఎకరాలకు 1000 టీఎంసీల గోదావరి జలాలను వినియోగించాలనే మహా సంకల్పంతో కేసీఆర్ వివిధ ప్రాజెక్టులకు రీ-డిజైన్ చేస్తే కేవలం మేడిగడ్డలోని రెండు పియర్లు కుంగితే ఆ మహానేత పేరు ప్రతిష్ఠలను దిగజార్చే విధంగా సీఎం రేవంత్ చేస్తున్న కుట్రలను ప్రజలు ప్రతిఘటించాలి. 2025, ఆగస్టు 22న హైదరాబాద్‌లో ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశంలో ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు రేవంత్ ప్రభుత్వం అంగీకరించడం మేడిగడ్డను శాశ్వతంగా జలసమాధి చేయడానికే. దేవాదుల, సీతారామ ప్రాజెక్టులను ఎండబెట్టి బనకచర్ల ద్వారా ఆంధ్రకు గోదావరి నీటిని తరలించే కుట్ర కోణం కూడా దీని వెనుక దాగి ఉన్నది. రేవంత్ సర్కార్ కుట్రల వల్ల 'గోదావరి, కృష్ణమ్మలు మన బీళ్ళకు మళ్ళాలి, పచ్చని మాగాణంలో పసిడి సిరులు చూ డాలి. సుఖశాంతుల తెలంగాణ సుభిక్షంగా ఉండా లి. స్వరాష్ట్రం తెలంగాణ స్వర్ణ యుగం కావాల'ని యావత్తు తెలంగాణ గళాల్లో మార్మోగిన ఆశయా లు, 'నా తెలంగాణ %-% కోటి ఎకరాల మాగాణం' అని స్వప్నించి ఆ దిశగా కృషిచేసిన కేసీఆర్ కలలు బూడిద పాలు కావాల్సిందేనా. మన బతుకు మళ్లీ బొంబాయి, దుబాయి, బొగ్గు బాయేనా?

# హైదరాబాద్ ఓ మంచి డెస్టినేషన్

## ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్‌కి కెటిఆర్ ఆఫర్

**హైదరాబాద్,**

ఓపెన్ ఏఐ తన కార్యకలాపాలను హైదరాబాద్‌లో ప్రారంభించాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా కోరారు. ఇటీవల ఆ కంపెనీ సీఈవో శామ్ అల్ట్‌మన్ భారత్‌లో కార్యాలయం ఏర్పాటు- చేస్తామని తెలిపారు. సెప్టెంబర్‌లో ఇక్కడ పర్యటిస్తామన్నారు. ఈక్రమంలో కేటీఆర్ ఆయనకు స్వాగతం పలికారు. భారత్‌కు హైదరాబాద్‌ను గేట్‌వేగా అభివర్ణించారు. ఓపెన్ ఏఐ లాంటి సంస్థలకు ఆదర్శవంతమైన కేంద్రమని పేర్కొన్నారు. తన కార్యకలాపాలు ప్రారంభించడానికి హైదరాబాద్‌లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ నుంచి భారతదేశ కార్యకలాపాలను ప్రారంభించాలని ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్‌కి ఆయన విజ్ఞప్తి చేశారు. భారత దేశంలో త్వరలో కార్యాలయం ఏర్పాటు చేస్తామని చెప్పిన క్షూ।ఆఒ ఈఉక్ష సామ్ ఆల్ట్‌మన్‌కి హైదరాబాద్ నుంచి కంపెనీ కార్యకలాపాలు ఏర్పాటు-చేయాలని ఎక్స్ వేదికగా కేటీఆర్ కోరారు. వచ్చేనెల భారత్‌లో పర్యటిస్తున్నానని తెలిపిన సామ్ ఆల్ట్‌మన్‌కి హైదరాబాద్ నగరానికి కేటీఆర్ స్వాగతం పలికారు. హైదరాబాద్‌ను భారతదేశానికి సరైన ప్రవేశ ద్వారంగా,అలాంటి సంస్థలకు ఆదర్శవంతమైన కేంద్రంగా అభివర్ణించారు. ఈ నగరం భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైన ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను కలిగి ఉందని, తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ వంటివి ఉన్నాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ ఇప్పటికే మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, మెటా, ఆపిల్, క్వాల్‌కామ్ లాంటి అనేక గ్లోబల్ టెక్ దిగ్గజాలకు కేంద్రంగా మారిందని, ఇక్కడ సాంకేతిక, స్టార్టప్ రంగాలలో అపారమైన ప్రతిభ ఉందని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంగా తెలంగాణ ప్రభుత్వం, భారతదేశానికి ఆఒ రాజధానిగా రాష్ట్రం మారడానికి అనేక సాహసోపేతమైన చర్యలు తీసుకుందని వివరించారు.

# నిత్యపెళ్లి కొడుకు ఆ కానిస్టేబుల్

## వరుసగా ఐదు పెళ్లిళ్లు చేసుకున్న ఘనుడు

## ఓ మైనర్ బాలిక ఉండడంతో

## బయటపడ్డ వ్యవహారం

## పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసిన పోలీసులు

**సూర్యాపేట,**

సూర్యాపేట జిల్లాలో నిత్య పెళ్లికొడుకుగా చలామణి అవుతున్న కానిస్టేబుల్ కృష్ణంరాజుపై సూర్యాపేట గ్రామీణ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నడిగూడెం పీఎస్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అతడు వరుసగా నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడని, అందులో మూడో వివాహం ఏడాది క్రితం సూర్యాపేట మండలానికి చెందిన పదోతరగతి బాలికతో జరిగినట్లు- ఇటీ-వల వెలుగు చూసింది. ఈ విషయంపై జిల్లా ఎస్పీ నరసింహ స్పందించి వారం రోజుల క్రితం కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. అతడి వృత్తి కానిస్టేబుల్ కానీ, మరోవైపు అతడో నిత్య పెళ్లి కొడుకు. ఓ మైనర్ అమ్మాయితో పాటు- నలుగురిని పెళ్లి చేసుకున్న అతను మరో పెళ్లికి సిద్ధమయ్యాడు. దీంతో అతనిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. సూర్యాపేట జిల్లాలోని నడిగూడెం పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ కృష్ణంరాజు (40)ని ఇటీవల సస్పెండ్ చేశారు. ఇప్పటివరకూ అతను ముగ్గురు మహిళలుతో పాటు- మైనర్ బాలికను కూడా వివాహం చేసుకున్నాడని.. ఐదో పెళ్లికి సిద్ధమయ్యాడని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. పదో తరగతి చదువుతున్న మైనర్ బాలికను పెళ్లి చేసుకున్నట్లు- విచారణలో తేలింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పి నరసింహ వెంటనే కృష్ణంరాజుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. మైనర్‌ను వివాహం చేసుకున్న ఘటనపై శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. కానిస్టేబుల్ వివాహం చేసుకున్న బాలిక వయసు 13ఏళ్లు కావడంతో ఆమె తల్లి నుంచి ఫిర్యాదు తీసుకుని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు- గ్రామీణ ఎస్పై బాలునాయక్ తెలిపారు. చివ్వెంల మండలానికి చెందిన కృష్ణంరాజు గతంలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన సమయంలో ఇసుక వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్టు- ఆరోపణలు రావడంతో సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత నడిగూడెం ఠాణాలో నియమించగా ప్రస్తుతం సూర్యాపేట కలెక్టరేట్‌లో డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు.

# సిట్ వెల్లడించినట్లు వస్తున్న వార్తలు అవాస్తవం

## సిట్ ప్రశ్నలకు నేరుగా సమాధానం చెప్పా

## అరెస్ట్ చేశారంటూ అసత్య ప్రచారం చేశారు

## మాజీమంత్రి నారాయణ స్వామి సంచలన వ్యాఖ్యలు

**చిత్తూరు,**

:ఏపీలో సంచలనంగా మారిన లిక్కర్ స్కాం కేసులో శుక్రవారం రోజు వైసీపీ సీనియర్ నేత, మాజీ డిప్యూటీ- సీఎం నారాయణస్వామిని సిట్ అధికారులు ప్రశ్నించారు.. దాదాపు 6 గంటల పాటు నారాయణస్వామిని విచారించిన సిట్ అధికారులు కీలక విషయాలు రాబట్టారని.. ఆయన కీలక సమాచారం ఇచ్చారని, ల్యాప్‌టాప్ కూడా సీజ్ చేశారని వార్తలు వచ్చాయి.. అయితే, సిట్ విచారణపై మరోసారి మీడియాతో మాట్లాడిన మాజీ డిప్యూటీ- సీఎం నారాయణస్వామి.. ఆసక్తికర విషయాలు వెల్లడించారు.. సిట్ వారు సహకరించారు.. వారు అడిగిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను... కేసుతో నాకేం సంబంధం లేదు.. అంతా పైవాళ్లే చేశారని నేను ఎక్కడ సిట్ అధికారులకు చెప్పలేదని స్పష్టం చేశారు.. సిట్ అధికారులు ఇబ్బంది పడే ప్రశ్నలు అడిగినా.. నేను సమాధానం చెప్పాను... నన్ను అరెస్టు చేశారంటూ కొందరూ అసత్య ప్రచారం చేశారని మండిపడ్డారు. నేనెప్పుడూ నీతిగా, నిజాయితీ బతికాను... ఎప్పుడూ తప్పు చేయలేదు.. అవినీతి చేయలేదన్నారు నారాయణస్వామి.. ఇక, నాకు ల్యాప్‌టాప్ అంటే ఏంటో.. దానిని ఎలా వాడాలో కూడా తెలియదు.. నాకు వాట్సాప్ వాడటం కూడా రాదన్నారు.. ల్యాప్ టాప్ సిట్ అధికారులు తీసుకుని పోలేదన్నారు.. ప్రభుత్వం తరపున మద్యం అమ్మకాలు చేస్తే అవినీతికి అవకాశం ఉండదు అని తెలిపారు.. ప్రైవేటు- గా అమ్మకాలు సాగిస్తేనే అవినీతి జరుగుతుందన్నారు.. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో పాల ప్యాకెట్ల కంటే మద్యం 24 గంటలకు దొరుకుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.. నేను ఎక్కడ తప్పుడు సంతకాలు పెట్టలేదు... నేను ఏంటో చంద్రబాబుకు తెలుసు.... నేను మంచోడినని ఆయనే చెప్పారని గుర్తుచేసుకున్నారు.. మరోవైపు, జగన్ ఎప్పుడూ పిలిచి చెప్పిన పనులు చేయాలని నాకు చెప్పలేదు... ఎప్పుడూ పిలిస్తే అప్పుడు విచారణకు వెళ్తాను అన్నారు.. ఎనిమిది కోట్లు- దొరికిందని అసత్య ప్రచారం చేశారని మాజీ డిప్యూటీ- సీఎం నారాయణస్వామి మండిపడ్డారు..

# ఆదాయం తగ్గి..అప్పులు పెరిగాయి

## ఆందోళన కలిగిస్తున్న

## కాగ్ నివేదికలు

## ఎక్స్ వేదికగా ఆర్థిక

## పరిస్థితిపై జగన్ విమర్శలు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై సోషల్ మీడియా వేదికగా మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎక్స్ లో స్పందించిన ఆయన.. ఆదాయాలు తగ్గిపోయి, అప్పులు పెరగటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. కాగ్ నివేదికలపై ఎక్స్ లో ట్వీట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు భారీగా తగ్గి, అప్పులు పెరిగి పోతున్నాయి.. కూటమి ప్రభుత్వ విధానాలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.. ఆదాయాలు తగ్గి, అప్పులు పెరిగిపోతున్న ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలని హితవు చెప్పారు.. అన్ని స్థాయిల్లో పెరిగిన అవినీతిని అరికట్టాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2019-24 మధ్య మా ప్రభుత్వంపై టీ-డీపీ, జనసేన పార్టీలు పదేపదే అబద్దాలు చెప్పాయి. రాష్ట్రంలో ఆదాయ వృద్ధి తగ్గిందనీ, అభివృద్ధి అనేదే లేదని తప్పుడు ప్రచారం చేశాయి. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ కూటమి నేతలు నమ్మబలికారు. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆదాయాలు భారీగా తగ్గాయని పేర్కొన్నారు జగన్.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయాలు కేవలం 3.08 శాతం మాత్రమే పెరిగాయని తెలిపారు జగన్.. కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04 శాతం పెరగగా, ఏపీ ఆదాయం భారీగా తగ్గిపోయిందన్న ఆయన. కూటమి ప్రభుత్వం చెప్పినట్టు- నిజంగానే ఏపీ ఆర్థిక వృద్ధి 12.02 శాతం ఉంటే, మరి ఆదాయం పెరుగుదల 3.08 శాతం దగ్గరే ఎందుకు ఆగిపోయింది? అని ప్రశ్నించారు.. గతేడాదితో పోల్చితే ఈఏడాది కొంత ఆశాజనకంగా ఉంటుందనుకుంటే మొదటి నాలుగు నెలల్లో కూడా అదే పరిస్థితి నెలకొంన్న ఆయన.. ప్రజల్లో కొనుగోలు శక్తి కూడా బాగా తగ్గిపోయిందన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆదాయాల వృద్ధి పది శాతం ఉండాల్సి ఉండగా, కేవలం 2.39 శాతం మాత్రమే ఉంది. మా హయాంలో అన్ని రకాల అప్పులు కలిపి రూ.3,32,671 కోట్లు- మాత్రమే.. కానీ, టీ-డీపీ కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల్లోనే ఏకంగా రూ. 1,86,361 కోట్లు- అప్పు చేసింది.. అంటే మా ఐదేళ్ల హయాంలో చేసిన అప్పుల్లో ఇప్పటికే 56 శాతం చేశారని పేర్కొన్నారు..

# మా లెక్కలు ఏం తేల్చేది

## మా లెక్కలు ఇప్పటికే జనం తేల్చారు

## బట్టలూడదీసినా బుద్దిరాలేదు: చింతమనేని

**అమరావతి,**

వై నాట్ 175 అంటే వైసీపీ బట్టలు ఊడదీశారు.. జగన్ బట్టలు నైతికంగా ఊడతీశారని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్యానించారు.. అమరాతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. వైసీపీ నేతలు ఎవర్ని బెదిరిస్తున్నారు..? అని ప్రశ్నించారు.. ఇక, మా గొప్పతనం వల్ల మేం గెలవలేదు... వైసీపీ అరాచకాలు వల్ల గెలిచామని చెప్పుకొచ్చారు.. మా లెక్కలు తేలుస్తారా..? ఏ లెక్కలు ఉన్నాయని తేలుస్తారు? అంటూ మండిపడ్డారు.. వైసీపీకి ప్రజలు రాజకీయ గోరి కట్టే రోజు దగ్గరలోనే ఉందన్న ఆయన.. దోపిడీదారులకు తమ అండ దండ ఉందని జగన్ నేతృత్వంలో వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారు.. జగన్ కు, అతని అనుచరులకు కాల్చి ఎక్కడ వాతలు పెట్టకూడదో అక్కడ ప్రజలు వాతలు పెట్టినా బుద్ధిరాలేదని ఫైర్ అయ్యారు.. తాను చేసిన దోపిడీకి భార్యను కేసులో ఇరికించి పారిపోయిన పేర్ని నాని.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ లపై నోరూపారేసుకుంటు-న్నాడు.. దోచుకోవడం, దోపిడీ చేయటమే వైసీపీ సిద్ధాంతమని దుయ్యబట్టారు చింతమనేని.. అధికారం ముసుగులో చేసిన అరాచక దాడులు మరిచారా? అని ప్రశ్నించిన ఆయన.. చేపల దొంగతానినికి పాల్పడ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరికి మద్దతుగా జగన్ అనుచరవర్గమంతా వచ్చింది.. కొల్లేరుకు వలస పక్షులు వచ్చినట్లు- అప్పుడప్పుడు దెందులూరుకు అబ్బయ్య చౌదరి వస్తాడు.. ఎప్పుడు ఎప్పుడు టీ-డీపీలో చేరాలా అని అబ్బయ్య చౌదరి ప్రయత్నిస్తున్నాడు.. ఎన్నికల సమయంలో కూడా నేను గెలిచి టీ-డీపీలో చేరతానని ప్రచారం చేసుకున్నాడని మండిపడ్డారు.. ఇక, దెందులూరు నియోజకవర్గంలో చేసిన అక్రమాలపై త్వరలో చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# అధికారిపై కక్షతో నీటి పురుగులమందు

## విద్యార్థుల అస్వస్థతతో

## బయటపడ్డ బండారం

**జయశంకర్**

అధికారిపై కక్షతో గురుకుల పాఠశాల సిబ్బంది తాగునీటిలో పురుగుల మందు కలిపడంతో విద్యార్థులు అస్వతస్థకు గురయ్యారు. దీంతో వారంతా ఆస్పత్రి పాలయ్యారు. ఈ ఘటన జిల్లా కేంద్రం భూపాలపల్లిలో కలకలం రేపింది. పట్టణంలోని గురుకుల విద్యాలయంలో శుక్రవారం కలుషిత నీరు తాగి 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. గురుకుల విద్యాలయంలో పనిచేస్తున్న ప్రత్యేక అధికారి బి.వెంకన్నపై కక్షసాధింపు చర్యలో భాగంగా సైన్స్ టీచర్ రాజేందర్‌తోపాటు- మరో ఇద్దరు ఉపాధ్యాయులు, వంట మనిషి నలుగురూ కలిసి తాగునీటిలో పురుగుల మందు కలిపినట్టు- విచారణలో తేలింది. నలుగురు సిబ్బందిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ కరే, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తదితరులు పరామర్శించారు. సైన్స్ టీచర్ రాజేందర్ తాగునీటిలో పురుగుల మందు కలిపినట్టు విద్యార్థులు.. కలెక్టర్, ఎస్పీకి తెలిపారు.

# ఖజానా కేసులో మరో ఇద్దరి అరెస్ట్

**హైదరాబాద్,**

చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసులో మరో ఇద్దరు నిందితులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ప్రిన్స్‌కుమార్ భారతి, రోహిత్‌కుమార్ రజాక్‌లను గుజరాత్‌లో అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 900 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఖజానా జ్యువెల్లర్స్ డిప్యూటీ- మేనేజర్‌పై కాల్పులు జరిపింది రోహిత్‌కుమార్ రజాక్‌గా గుర్తించారు. ఈ ఇద్దరితో కలిపి ఈ కేసులో ఇప్పటివరకు ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం ముమ్మరంగా గాలిస్తున్నట్లు- తెలిపారు.

# నటి కరాటే కళ్యాణిపై పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్,**

:ప్రముఖ నటి కరాటే కళ్యాణిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలను కించపరిచిన కారణంగా కరాటే కళ్యాణి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కొంతమంది ఆ గ్రూప్ మహిళలు పోలీసులను ఆశ్రయించారు. బంజారాహిల్స్ ఏసీపీ వెంకట్ రెడ్డికి ఫిర్యాదు కాపీని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్‌బీటీ- నగర్ మార్కెట్‌లో గ్రూప్ మహిళలు అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారంటూ కరాటే కళ్యాణి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని వారు మండిపడ్డారు. తమ ప్రాంతానికి ఎలాంటి సంబంధం లేని ఓ మహిళ కనీసం అక్కడి పరిస్థితులపై ఎలాంటి అవగాహన లేకుండా తమపై దుష్ప్రచారం చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. లాభాపేక్ష ప్రశ్నిం వ్యక్తం చేశారు.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

స్పోర్ట్స్



# గిల్ రాకతో ఇది మరింత బలపడిన భారత్

టీమ్ ఇండియా టీ20 ఫార్మాట్‌లో ఇప్పటికే చాలా బలంగా ఉంది. భారత్ 2024లో జరిగిన టీ20 ప్రపంచ కప్ ను కూడా గెలుచుకుంది. కానీ అప్పుడు భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్




ప్రకటించారు. ఆ తర్వాత టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వచ్చాడు. యువ భారత జట్టు సిద్ధమైంది. అప్పటి నుంచి భారత్ టీ20లలో మెరుగ్గా రాణిస్తోంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. భారత జట్టులో ఒకరితో ఒకరు పోటీ పడే ఆటగాళ్లు ఉన్నారు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఈ జట్టు ఇప్పటికే చాలా బలంగా ఉంది, కానీ ఇప్పుడు శుభ్‌మన్ గిల్ జట్టులోకి రావడంతో ఆసియా కప్‌లో పెద్ద రచ్చ జరగవచ్చు. గిల్ భారత బ్యాటింగ్ లైనప్‌ను మరింత బలోపేతం చేశాడు. భారత ప్లేయింగ్ ఎలెవన్ ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతోపాటు శుభ్‌మన్ గిల్ కూడా రావచ్చు. ఆ తర్వాత మూడో నంబర్‌లో తిలక్ వర్మ జట్టుకు మంచి స్కోర్ అందించవచ్చు. మిడిల్ ఆర్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా పరుగులు వేగవంతం చేసే బ్యాట్స్‌మెన్‌గా ఉంటారు. ఆ తర్వాత రింకు సింగ్, జితేశ్ శర్మ,అక్షర్ పటేల్ పవర్ హిట్టర్‌లుగా కనిపించవచ్చు. ఈ బ్యాటింగ్ లైనప్‌తో భారత్ 8వ నంబర్ వరకు దూకుడుగా బ్యాటింగ్ చేయగలదు. ఆసియా కప్‌లో 20 ఓవర్ల ఆటలో భారత్ మొదటి నుంచీ దూకుడుగా బ్యాటింగ్ చేయవచ్చు.శుభ్‌మన్ గిల్ రాకతో భారత టీ20 జట్టు మరింత దూకుడుగా మారింది. గిల్ ఇటీవల ఇంగ్లండ్‌లో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా 5 మ్యాచ్‌ల్లో 750కి పైగా పరుగులు చేశాడు. అదే సమయంలో, గతంలో %ఖూా% 2025లో గిల్ 15 ఇన్నింగ్స్‌లలో 650 పరుగులు చేశాడు. గిల్ బ్యాటింగ్ గణాంకాలు అతనిలో పరుగుల ఆకలిని చూపిస్తున్నాయి. గిల్ ఆసియా కప్‌లో కూడా రాణిస్తే, అప్పుడు ఈ ఆటగాడిని జట్టులో చేర్చుకోవడం భారత్‌కు చాలా లాభదాయకంగా ఉంటుంది.




# ఫ్యాన్ పేజ్?లో ప్రియా సరోజ్ ఫొటో చూసి ఇష్టపడ్డా

## భారత క్రికెటర్ రింకు సింగ్

భారత క్రికెటర్ రింకు సింగ్ ఇటీవల లోక్?సభ ఎంపీ ప్రియా సరోజ్?తో ఎంగేజ్మెంట్ చేసుకున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి?లో వీళ్ల పెళ్లి ఉండనుంది. అయితే రింకునేమో మైదానంలో సిక్స్?లు బాదుతూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. మరోవైపు అతడి కాబోయే భార్య ప్రియా ప్రజల కోసం రాజకీయల్లోకి వచ్చి ఎంపీ అయ్యింది. 2022 ఐపీఎల్?లో మ్యాచ్ సందర్భంగా ప్రియను తొలిసారి చూసినట్లు రింకూ తెలిపారు. మ్యాచ్ కోసం ప్రియ ముంబయికి వచ్చినప్పుడు ఓ ఫ్యాన్ పేజ్?లో ప్రియా సరోజ్ ఫొటో చూసి ఆమెను ఇష్టపడినట్లు తెలిపాడు. అలా తనకు ఆమెపై ప్రేమ మొదలైందని వెల్లడించాడు. చూడగానే ఆమెనే తనకు సరైన భాగస్వామి అనిపించిందని, కానీ ఆ విషయం చెప్పడానికి ధైర్యం సరిపోలేదని అన్నాడు. కొన్ని రోజుల తర్వాత తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఫొటోలను ప్రియ లైక్ చేసినట్లు గుర్తించాడట. అప్పుడు ప్రియకు మెసేజ్ చేసినట్లు చెప్పాడు.ఇక అప్పటి నుంచి ఆమెతో రోజూ మాట్లాడేవాడని అన్నాడు.



ఇరువురు ఫోన్లో ప్రతిరోజు మాట్లాడుకునేవాళ్లట. అలా కొంత కాలం తర్వాత పెళ్లి చేసుకోవాలనే ఆలోచనకు వచ్చినట్లు పేర్కొన్నాడు. అనంతరం ప్రియ ఎంపీ అయ్యారు. ఆమె ఎంపీ అయ్యాక కూడా తమ మధ్య ఉన్న ప్రేమలో మాత్రం మార్పు రాలేదని రింకూ తెలిపాడు.అయితే ఎంపీగా



ఆమె ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం పని చేయడం, పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనడం, మరోవైపు తాను కూడా వరుస క్రికెట్ మ్యాచ్?లతో బిజీగా ఉండడం వల్ల ఇద్దరికీ సరదాగా మాట్లాడుకోడానికి సమయం దొరికేది కాదని అన్నాడు. అందుకే రాత్రి వేళల్లోనే కాసేపు మాట్లాడుకుంటామని పేర్కొన్నాడు. అలాగే కెరీర్ పరంగా అవసరమైన సమయంలో సలహాలు, సూచనలు ఇచ్చిపుచ్చుకుంటామని రింకూ అన్నాడు.జూన్ 08న లఖ్?నవూ సెంట్రమ్ హోటల్‌లో రింకూ– ప్రియా సరోజ్ నిశ్చితార్థం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మాజీ క్రికెటర్లు ప్రవీణ్ కుమార్, పీయూష్ చావ్లా, ఉత్తరప్రదేశ్ రంజీ జట్టు కెప్టెన్ ఆర్యన్ జుయల్ హాజరయ్యారు. అలాగే పలువురు రాజకీయ నేతలు కూడా వచ్చారు. అయితే ఈ వేడుకకు బాలీవుడ్ స్టార్ హీరో, కోల్?కతా నైట్ రైడర్స్ జట్టు ఓనర్ షారుక్ ఖాన్?ను కూడా రింకూ ఆహ్వానించాడు. అయితే బిజీ షెడ్యూల్ కారణంగా షారుక్ ఎంగేజ్?మెంట్ ఈవెంట్?కు రాలేకపోయారని రింకూ వెల్లడించాడు. ప్రియా సరోజ్ ఉత్తర్?ప్రదేశ్? మఛ్లీషహర్ నియోజకవర్గం ఎంపీగా ఉన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా గెలిచారు. ఆమె తండ్రికి సుదీర్ఘమైన రాజకీయ నేపథ్యం ఉంది. పలుమార్లు ఎమ్మెల్యే, ఎంపీగా సేవలు అందించారు. 2022లో ఆమె తండ్రి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ప్రియా ప్రచారంలో చురుగ్గా పాల్గొని అందరి దృష్టిలోకి వచ్చారు.



# శుభ్?మన్ గిల్?కు వైరల్ ఫీవర్

## దులీప్ ట్రోఫీకి దూరం

## ఆసియా కప్?కు కూడా డౌటే..?

2025 ఆసియా కప్ ముంగిట టీమ్ఇండియా అభిమానులకు ఆందోళన కలిగించే వార్త. ఇటీవల ఇంగ్లాండ్?తో టెస్టు సిరీస్?లో దుమ్ముదులిపిన యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్? అనారోగ్యం బారిన పడినట్లు తెలుస్తోంది. దీంతో గిల్ ఐదు రోజుల్లో ప్రారంభం కానున్న దులీప్ ట్రోఫీకి దూరం కానున్నాడని వార్తలు వస్తున్నాయి. దీంతో అభిమానులు ఆందోళన చెందుతున్నారు.తాజాగా గిల్ వైరల్ ఫీవర్ బారిన పడ్డాడట. ప్రస్తుతం అతడు ఛండీగఢ్?లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అతడి బ్లడ్ శాంపిల్స్ టెస్టు కోసం పంపారట. రిపోర్ట్ కూడా ఇప్పటికే బీసీసీఐ వద్దకు చేరినట్లు సమాచారం. దీంతో అతడికి దులీప్ ట్రోఫీ నుంచి మినహాయింపు ఇచ్చినట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఈ టోర్నీలో గిల్ నార్త్ జోన్ జట్టుకు కెప్టెన్?గా వ్యవహరించాల్సి ఉంది. అయితే గిల్ గైర్హాజరీ వల్ల ఇప్పుడు జట్టును వైస్ కెప్టెన్?గా ఉన్న అంకిత్ కుమార్ సారథిగా వ్యవహరించే ఛాన్స్ ఉంది. అలాగే గిల్ స్థానంలో శు




భమ్ రోహిల్లా జట్టులో ఆడనున్నాడు.మరోవైపు, ఆసియా కప్ కోసం బీసీసీఐ ఇప్పటికే టీమ్ఇండియా జట్టును ప్రకటించింది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 09న టోర్నీ ప్రారంభం




కానుంది. ఈ జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్?కాగా, గిల్?ను సెలక్షన్ టీమ్ వైస్ కెప్టెన్?గా నియమించింది. ఈ టోర్నీ కోసం టీమ్ఇండియా వచ్చే నెల తొలి వారంలోనే దుబాయ్?కు వెళ్లనుంది. అక్కడ 5న తేదీన తొలి ట్రైనింగ్ సెషన్ జరగనుంది. అప్పటిలోగా గిల్ పూర్తిగా కోలుకుంటే ఎలాంటి సమస్య లేకుండా ట్రైనింగ్?లో పాల్గొంటాడు. అయితే ప్రస్తుతం దులీప్ ట్రోఫీ ఆడడం లేదు. ఆసియా కప్?కు ఇంకో రెండు వారాల సమయం ఉంది. గిల్ ప్రస్తుతం వైరల్ ఫీవరే కాబట్టి, ఈ గ్యాప్?లో కోలుకునే ఛాన్స్ ఉంది. అందుకే ఆసియా కప్‌కు గిల్? దూరం అయ్యే అవకాశాలు చాలా తక్కువ. ఏం జరుగుతుందో చూడాలి మరి!గిల్?తోపాటు మరో ఇద్దరు స్టార్ ప్లేయర్లు కూడా దులిప్ ట్రోఫీ నుంచి తప్పుకునే ఛాన్స్ ఉంది. పేస్ బౌలర్లు అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా ఈ ఇద్దరు కూడా ఆసియా కప్ టోర్నమెంట్?కు ఎంపికయ్యారు. దీంతో ఈ ఇద్దరూ దులీప్ ట్రోఫీ తొలి రౌండ్ మ్యాచ్?లకు మాత్రమే అందుబాటులో ఉంటారు. ఆ తర్వాత ఆసియా కప్ కోసం దుబాయ్ వెళ్లిపోతారు.

# పంటకు పెట్టుబడేది

## జిల్లా వ్యాప్తంగా 5.42 లక్షల మంది రైతులు.. రావాల్సినది రూ.624 కోట్లు

## ఇప్పటి వరకు ఇచ్చింది 1.14 లక్షల మందికి రూ.26.94 కోట్లు మాత్రమే..

యాసంగి సీజన్ రైతు బంధు సాయం కోసం రైతాంగం ఎదురు చూస్తున్నది. సీజన్ ఇప్పటికే ప్రారంభం కాగా కొత్త ప్రభుత్వం ఈ నెల 10 నుంచి పెట్టుబడి సాయం ఇవ్వడం షురూ చేసింది. కానీ.. అందరికీ డబ్బులు పడకపోవడంతో అన్నదాతలు నిరాశ చెందుతున్నారు. జిల్లాలో 5.42 లక్షల మంది రైతులకు రూ.624 కోట్ల పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1.14 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు మాత్రమే జమ అయ్యాయి. గత యాసంగిలో కేసీఆర్ ప్రభుత్వం తొలి రోజే 1.41 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.43 కోట్లు జమ చేయగా.. ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే రైతుల అందాయి.

### పాత పద్ధతిలోనే పెట్టుబడి సాయం..

పంట పెట్టుబడి కోసం కేసీఆర్ ప్రభుత్వం ప్రతి సీజన్‌లో ఎకరానికి 5 వేల రూపాయలు రైతులందరి ఖాతాల్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ యాసంగి సీజన్‌కు కూడా రైతు బంధు ఇచ్చే ప్రయత్నం చేయగా, కాంగ్రెస్ నేతల ఫిర్యాదుతో ఎన్నికల కమిషన్ నిలిపివేసింది. అయితే.. తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.7500 చొప్పున ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దాన్ని అమలు చేయడంలేదు. పాత పద్ధతిలోనే ఎకరానికి రూ.5వేలు ఇస్తున్నది.ఈ నెల 3న కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారు ఈ నెల 10నుంచి రైతు బంధు ఇస్తామని చెప్పి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ప్రారంభించింది. కానీ.. జిల్లా వ్యాప్తంగా 5,42,406 మంది రైతులకు రూ.624,14,84,629 పెట్టుబడి సాయం ఇవ్వాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1,14,542 మంది రైతులకు రూ.26,94,65,516 మాత్రమే జమ చేసింది. ఒక గుంట జాగా నుంచి ప్రారంభం చేసి ఇప్పటి వరకు ఎకరం భూమి ఉన్న వారికి జమ చేసినట్లు తెలుస్తున్నది.

### గత యాసంగిలో తొలి రోజే రూ.43 కోట్లు..

కేసీఆర్ ప్రభుత్వం గత యాసంగి సీజన్‌లో తొలి రోజే రూ.43కోట్లు రైతుల ఖాతాల్లో రైతు బంధు జమ చేయగా.. ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే పడ్డాయి. అప్పుడు మొత్తం 1.41 లక్షల మందికి 86,531 ఎకరాలకు సంబంధించి రైతు బంధు ఇచ్చింది. ఇప్పుడు ఈ పది రోజుల్లో 1.14 లక్షల మందికి 52,500 ఎకరాలకు మాత్రమే పడ్డాయి. దాంతో గత యాసంగిలో బీఆర్ఎస్ ప్రభుత్వం జమ చేసిన రైతు బంధు కంటే ఈ సారి చాలా ఆలస్యంగా రైతుల ఖాతాల్లో జమ అవుతుండటంతో తమకు ఎప్పుడు వస్తాయోనని పెద్ద రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు జమయాసంగి సీజన్‌కు సంబంధించి రైతు బంధు డబ్బును ప్రభుత్వం ఈ నెల 10నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నది. జిల్లాలో 5,42,106 మంది రైతులకు పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 1,14,542 మంది ఖాతాల్లో రూ.26,94,65,516 జమ అయ్యాయి. మిగిలిన రైతులకు కూడా వేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది. గతంలో వేసిన విధంగానే ఈ సారి కూడా ఎకరానికి ఐదు వేల రూపాయల చొప్పున జమ అవుతున్నాయి.

### రైతు బంధు కోసం ఎదురుచూస్తున్న

నేను ఐదెకరాల్లో పొలం పెట్టా. విత్తనాల కోసం కావాల్సిన డబ్బులు బయట తీసుకొచ్చినప్పటికీ ఇంకా నాటు వేసిన కూలోల్లకు ఇవ్వలేదు. దాంతోపాటు ఎరువులకు కూడా డబ్బులు కావాలి. రైతు బంధు వస్తదంటే దాని కోసమే ఎదురు చూస్తున్న. ఎప్పుడు సెల్లుకు మెసేజీ వస్తదేమోనని చూస్తున్న. డబ్బులు పడగానే ఎరువులు తీసుకొని రావాలి.

# గిరి వికాసం

గిరిజనులను ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకురావడంతోపాటు వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. చెంచులు, ఎస్టీల బీడు భూములను సాగుకు యోగ్యంగా మార్చేందుకు వాటిలో ఉచితంగానే బోర్లు తవ్వించి మోటరుతోపాటు పైపులు, విద్యుత్తు సరఫరాను కల్పించాలనే ఉద్దేశంతో గిరి వికాసం పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఐదు ఎకరాలకుపైగా భూములున్న గిరిజనులను మాత్రమే ఈ పథకానికి అర్హులుగా ఎంపిక చేసింది. అయితే ఈ పథకంలో భాగంగా జిల్లాకు ప్రభుత్వం రూ.2.88 కోట్లు విడుదల చేయగా.. ఇప్పటివరకు రూ.2.51 కోట్లను అధికారులు గిరిజన భూముల అభివృద్ధి కోసం ఖర్చు చేశారు.జిల్లావ్యాప్తంగా 228 బ్లాక్‌లను గుర్తించి 1,474 ఎకరాలను గిరి వికాసం పథకం అమలుకోసం ప్రతిపాదనలు పంపగా.. 180 బ్లాక్‌ల్లోని 1,200 ఎకరాలకు మాత్రమే సర్వే ప్రక్రియ పూర్తైంది. ఇప్పటివరకు 107 బ్లాక్‌ల్లోని 747 ఎకరాలకు సంబంధించి 326 మంది గిరిజన రైతుల భూముల్లో బోర్లు వేయించి.. మోటర్లు బిగించి, విద్యుత్తు సరఫరా కల్పించి అధికారులు సాగుకు యోగ్యంగా మార్చారు. కాగా జిల్లాలో ఎంపిక చేసిన బ్లాక్‌ల్లోని గిరిజనుల భూములను సాగులోకి తెచ్చేందుకు వారు చర్యలను ముమ్మరం చేశారు. మరోవైపు జిల్లావ్యాప్తంగా షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు 1,20,652 మంది ఉన్నారు. ఈ పథకంలో రూపాయి ఖర్చు లేకుండానే బీడు భూములు సాగులోకి వస్తుండడంతో గిరిజన రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గిరిజన తెగలకు చెందిన ఎస్టీ, చెంచులను ఆర్థికం గా బలోపేతం చేయడంతోపాటు వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు చర్యలు చేపట్టారు. ఇప్ప టికే గిరిజనుల సంక్షేమానికి ఎన్నో రకాల ప్రభు త్వ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. వారి భూములను సాగులోకి తీసుకొచ్చేందుకు గత ప్ర భుత్వం గిరిజనుల బీడు భూముల్లో బోర్లు త వ్వించి బోరు మోటరుతోపాటు విద్యుత్తు లైన్ వే సి వాటిని సాగుకు యోగ్యంగా మార్చాలనే ఉద్దే శంతో గిరి వికాసం పథకాన్ని అమల్లోకి తీసుకొ చ్చింది.బోరు తవ్వించడంతోపాటు బోరు మోట రు, పైపులు, విద్యుత్తు లైన్ తదితరాలన్నీ గిరిజన రైతులకు ఉచితంగానే కల్పిస్తున్నారు. అయితే ఐదెకరాలకు పైగా భూములున్న గిరిజనులను మాత్రమే సీఎం గిరి వికాసం పథకానికి అర్హులు గా ఎంపిక చేశారు. ఇప్పటికే జిల్లాలోని ఎంపీడీ వోలు సంబంధిత మండలాల్లో ఐదెకరాలకు పైగా భూమి ఉన్న అర్హులైన గిరిజనులకు సం బంధించి 228 బ్లాక్‌లకు చెందిన 1.474 ఎకరా లను గిరివికాస్ పథకానికి జిల్లా యంత్రాంగం ప్రతిపాదించింది.జిల్లా గ్రామీణాభివృద్ధి అధికా రులు సర్వే నిర్వహించిన అనంతరం 326 మం ది రైతులను ఎంపిక చేశారు. ఐదెకరాలకుపైగా భూమి ఉన్న అర్హులైన గిరిజనులకు సంబంధించి గిరిజన రైతుల భూముల్లో బోర్లు తవ్వించి మిగ తా వసతులను కల్పిస్తున్నారు. అలాగే జిల్లాలో ఎంపిక చేసిన బ్లాక్‌లోని గిరిజనుల భూములకు నీరందించి సాగులోకి తీసుకొచ్చేందుకు చర్యలు ముమ్మరం చేశారు.

# తక్కువ పెట్టుబడి.. ఎక్కువ దిగుబడి.. వెదజల్లే పద్ధతిపైనే రైతుల మక్కువ..



రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి అన్నదాతలు అతితక్కువ పెట్టుబడులు పెట్టి అధికంగా లాభాలు గడించే విధంగా కృషిచేసింది. అందులో భాగంగానే వరిలో వెదజల్లే పద్ధతిని పలు క్లస్టర్ల పరిధిలో రైతులకు అవగాహన కల్పించింది. వెదజల్లే వరిసాగు విధానం ద్వారా అధిక దిగుబడి వచ్చినందున రైతులు ఎక్కువ శాతం ఈ విధానంపై దృష్టి సారించారు. ప్రస్తుతం అదే విధానంతో ముందుకు సాగుతున్నారు.రైతులంతా ఒకేసారి నారు పోసుకోవడంతో ఒకేసారి నారు ఎదిగి నాటుకు వస్తుంది. ఈ సమయంలో రైతులు, కూలీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అసలే రైతు కూలీల కొరత ఉందంటే.. దీన్ని అదునుగా తీసుకుని వాళ్లు తమ కూలీరేట్లను కూడా ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు. దీంతో ఈ సమస్య నుంచి రైతులు బయటపడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. వరిసాగులో నాట్లువేసే పద్ధతికి స్వస్తికి పలుకుతూ వెదజల్లే విధానంపై రైతులు దృష్టి సారించే విధంగా అవగాహన కల్పించారు. ఇప్పటికే మార్కెట్‌లోని రకరకాల నాటువేసే మిషన్లు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో రైతులు వాటివైపు మొగ్గుచూపలేదు. ఈ క్రమంలోనే పురాతన కాలం నాటి వెదజల్లే పద్ధతి అనుకూలంగా ఉండటంతో ప్రస్తుతం రైతులు ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. గత నాలుగేళ్లుగా రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ఈ పద్ధతి వెలుగులోకి వస్తుండటంతో చాలామంది రైతులు ఈ విధానంపై మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఈ వెదజల్లే పద్ధతిలో సాగువిధానం బాగా పెరిగింది.

### ఖర్చు తక్కువ.. దిగుబడి ఎక్కువ..

సాధారణంగా ఎకరా పొలం నాటు వేయాలంటే కూలీలు రూ.3500 నుంచి రూ.4000వరకు తీసుకుంటారు. వెదజల్లితే ఎకరాకు కేవలం రూ.400 నుంచి రూ.500 ఖర్చు మాత్రమే అవుతుంది. ఇక రైతే స్వయంగా జల్లుకుంటే ఆ ఖర్చు కూడా ఉండదు. దిగుబడులు ఎకరాకు 35 నుంచి 45బస్తాల వరకు వస్తున్నాయి. ముందుగా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించి ప్రతి క్లస్టర్‌లో 50 ఎకరాల చొప్పున వెదజల్లే పద్ధతిలో సాగు చేయించారు. పలు క్లస్టర్ల పరిధిలో రైతులతో వెదజల్లే పద్ధతిలో సాగు చేయటంతో రైతులు అధిక దిగుబడి సాధించారు. దీంతో ఇతర రైతులు ఫీల్డ్ విజిట్ చేసి అధికశాతం రైతులు వెదజల్లే విధానంపై చొరవ చూపుతున్నారు.

వెదజల్లే విధానంతో ఎంతో దిగుబడి : శ్రవణ్‌కుమార్, ఏఈవో

వెదజల్లటం ం చాలా తేలికైనా పని. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం అవసరం లేకుండానే వరి విత్తనాలను జల్లుకోవచ్చు. అన్ని విధానాల్లోకెల్లా ఇదే ఉత్తమమైన విధానం. మంచి అనుభవం ఉన్న వ్యక్తితో జల్లిస్తే మడిలో సమానంగా వరి విత్తనాలు పడి ఎక్కువ పిలకలు పెడుతుంది. వెదజల్లిన దగ్గరి నుంచి ఎరువులు, మందులు కావల్సిన మోతాదులో సరైన సమయంలో అందిస్తే ఆశించిన దిగుబడి వస్తుంది.

# అంటుకట్టు సాంకేతికతతో.. కూరగాయల అధిక దిగుబడి

హైదరాబాద్:

అంటుకట్టు సాంకేతికతతో కూరగాయల అధిక దిగుబడి సాధించవచ్చని ఇక్రిశాట్ శాస్త్రవేత్తల అధ్యయనంలో తేలింది. అధిక దిగుబడినిచ్చే వంగడాన్ని సహజమైన వెంటిలేటెడ్ పాలీహౌస్ (ఎన్‌వీపీహెచ్) సాగుతో అంటుకట్టడం వల్ల ఉత్పాదకత పెరుగడంతోపాటు ఆదాయాన్ని పెంచుకోవచ్చని నిరూపితమైంది. ఫ్రాంటియర్స్ ఇన్ అగ్రోనమీలో ఈ పరిశోధన కథనాన్ని ప్రచురించారు. పాలీహౌస్ వాతావరణ పరిస్థితులలో పెరిగిన అంటుకట్టిన టమోటా మొక్కలపై (సోలనమ్ టోర్వమ్ రూట్‌స్టాక్‌పై సియోన్) దృష్టి సారించారు. బహిరంగ క్షేత్రాల్లో అంటుకట్టని మొక్కలతో వాటిని పోల్చారు. దీంతో ఎన్‌వీపీహెచ్ పద్ధతితో అంటుకట్టిన టమోటాలు 63.8 శాతం ఎక్కువ దిగుబడి వచ్చింది. అలాగే 3 నుంచి 5 వరకు అదనపు పంటలు ఇచ్చింది.కాగా, వంకాయ, మిరపకాయ, దోసకాయ, పుచ్చకాయలు వంటి ఇతర కూరగాయలు, పండ్ల మొక్కలపై కూడా ఈ సాంకేతికతో ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాలతో కలిసి రైతులకు శిక్షణ ఇస్తున్నారు.

అధిక దిగుబడులతో రైతుల జీవితాలు మారడంతోపాటు పోషకాహారం, జీవనోపాధి, ఆహార స్థిరత్వాన్ని మెరుగుపరుస్తుందని ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు.కూరగాయల అంటుకట్టు పద్ధతి చిన్న రైతులకు గేమ్ ఛేంజర్ అని ఇక్రిశాట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (రీసెర్చ్, ఇన్నోవేషన్) డాక్టర్ స్టాన్‌ఫోర్డ్ బ్లేడ్ తెలిపారు. ఈ విధానం ద్వారా దిగుబడితోపాటు లాభాలను పెంచడమే కాకుండా, వ్యవస్థ స్థితిస్థాపకతకు ఉపయోగపడుతుందని తమ పరిశోధనలో తేలిందని చెప్పారు.వాతావరణ వైవిధ్యాన్ని ఎదుర్కొంటున్న ప్రాంతాలలోనూ కూరగాయల పెంపకంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి అంటుకట్టు పద్ధతి ఎలా సహాయపడుతుందో తమ అధ్యయనం స్పష్టం చేసిందని ఇక్రిశాట్ రెసిలెంట్ ఫార్మ్ అండ్ ఫుడ్ సిస్టమ్స్, తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ రమేష్ సింగ్ తెలిపారు.ప్రారంభంలో టమోటాలపై దృష్టి సారించినప్పటికీ, అభివృద్ధి చేసిన అంటుకట్టు పద్ధతిని వంకాయ, మిరప, దోసకాయ, పొట్లకాయ, పుచ్చకాయలతో సహా విస్తృత శ్రేణి కూరగాయల పంటలకు అన్వయించవచ్చని ఈ వినూత్న పరిశోధనకు కారణమైన ఇక్రిశాట్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రోహన్ ఖోపడే వివరించారు.మరోవైపు విభిన్న వ్యవసాయ వ్యవస్థలలో ఉత్పాదకతను పెంచే సామర్థ్యాన్ని ఈ సాంకేతికత అన్వయిస్తుందని ఇక్రిశాట్ వ్యవసాయ రంగంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ గజనన్ సావర్గాంకర్ తెలిపారు. ప్రభుత్వ సహకారంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ రైతులకు గణనీయమైన ప్రయోజనాలు అందించిందని, కూరగాయల ఉత్పాదకత 30 శాతం నుంచి 150 శాతం వరకు పెరిగిందని వివరించారు.






# కుమార్తె దువా ఫోటో లీక్‌పై దీపిక పదుకోన్ ఆగ్రహం..

## ఇది చాలా తప్పంటున్న నెటిజన్స్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకోన్ ఇటీవల ముంబై ఎయిర్‌పోర్టులో తన కుమార్తె దువాతో కనిపించారు. అయితే ఈ సందర్భంగా ఒక అభిమాని ప్రైవసీని ఉల్లంఘిస్తూ దువా ఫోటోలు తీశాడు. దీన్ని గమనించిన దీపిక, వెంటనే అతడిని మందలించి, ఫోటోలు-వీడియోలు డిలీట్ చేయాలని కోరారు. అయినప్పటికీ ఆ వ్యక్తి వినకుండా వాటిని నెట్టింట షేర్ చేయడంతో, దీపిక తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. దీపికా-రణవీర్ సింగ్ జంట 2018లో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. వీరికి 2024 సెప్టెంబరు 8న కుమార్తె జన్మించింది. ఆమెకు “దువా” అనే పేరు పెట్టారు. పుట్టినప్పటి నుంచి దువా ముఖాన్ని బయటపెట్టకుండా, ప్రైవసీని కాపాడేందుకు ఈ దంపతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మీడియా వారికి కూడా ఇదే విజ్ఞప్తి చేశారు. అయితే తాజాగా ఒక వ్యక్తి సీక్రెట్‌గా దువా ఫోటోలు తీసి ఆన్‌లైన్‌లో షేర్ చేయడంతో దీపిక చాలా ఆవేదన చెందింది. ఫ్యాన్స్ కూడా దీపికకు మద్దతుగా నిలుస్తున్నారు. “పేరెంట్స్ అనుమతి లేకుండా చిన్నారి ఫోటో షేర్ చేయడం తప్పు” అంటూ సోషల్ మీడియాలో వ్యతిరేకంగా కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు బాలీవుడ్‌లో కొత్తేమి కావు. ఇటీవలే హీరోయిన్ ఆలియా భట్ కూడా తమ ఇంటి ఆవరణలోకి వచ్చిన ఫోటోగ్రాఫర్లపై అసహనం వ్యక్తం చేశారు. “ఇది మీ ఇల్లు కాదు%ౌ% దయచేసి వెళ్లండి” అంటూ గట్టిగా స్పందించింది. అందుకు సంబంధించిన వీడియో కూడా వైరల్ అయింది.





రుక్మిణి వసంత్

# హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్

ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ అవుతున్న కానిస్టేబుల్ కనకం, ఆల్ ఇండియా ర్యాంకర్స్, అనగనగా చిత్రాలు అద్భుతంగా ప్రేక్షకాదరణ పొందుతున్నాయని, రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్‌తో టాప్ ట్రెండింగ్‌లో స్ట్రీమ్ అవుతున్నాయని సదరు చిత్రాల మేకర్స్ తెలియజేస్తూ హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్ పేరుతో హైదరాబాద్‌లో ఓ ఈవెంట్‌ను నిర్వహించారు.



# నా దేశానికి చెందిన ఏ సంస్కృతైనా నాదే

జాన్వీకపూర్ లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ మూవీ ‘పరమ్ సుందరి’ చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా విడుదల చేసిన ఈ సినిమా ట్రైలర్‌పై నెట్టింట ట్రోల్స్ వచ్చాయి. ఉత్తరాది అమ్మాయి అయిన జాన్వీని మలయాళీగా చూపించడంపై పలువురు కేరళ నెటిజన్లు అసంతృప్తి వెలిబుచ్చారు. కేరళ నేపథ్య చిత్రంలో నటించేందుకు కేరళ హీరోయిన్లు లేరా? జాన్వీనే దొరికిందా? అంటూ ప్రశ్నలు సంధించారు. ఈ విషయంపై ఈ సినిమా ప్రమోషన్స్‌లో జాన్వీ మాట్లాడారు. ‘అవును నేను ఉత్తరాది అమ్మాయినే. మలయాళీని కాను. ఆమాటకొస్తే మా అమ్మ శ్రీదేవి కూడా మలయాళీ కాదు. కానీ కేరళ సంస్కృతిపై నాకు ఆపారమైన గౌరవం ఉంది. ముఖ్యంగా మలయాళ చిత్రాలకు నేను అభిమానిని. ‘పరమ్‌సుందరి’ సినిమాలో నేను తమిళం అమ్మాయిగా కూడా కనిపిస్తా. అయినా నేను ఇండియన్‌ని. నా దేశానికి చెందిన ఏ సంస్కృతి అయినా నాదే.’ అంటూ చెప్పుకొచ్చారు జాన్వీ కపూర్.

# గర్ల్ ఫ్రెండ్ గానాలాపన..

నేషనల్ క్రష్ రష్మిక మందన్న కథానాయికగా రూపొందుతున్న ప్రేమకథాచిత్రం ‘ది గర్ల్ ఫ్రెండ్’. దీక్షిత్ శెట్టి మేల్ లీడ్ చేస్తున్నారు. రాహుల్ రవీంద్రన్ దర్శకుడు. అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటైర్టైన్మెంట్స్ పతాకాలపై ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాణం తుదిదశలో ఉంది. ఈ సినిమా రిలీజ్ డేట్‌ను త్వరలో ప్రకటించనున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ ప్రమోషన్స్‌ని వేగవంతం చేశారు. ఇందులో భాగంగా ఈ సినిమా నుంచి రెండోపాటను ఈ నెల 26న విడుదల చేయనున్నట్టు ఆదివారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ‘ఏం జరుగుతోంది..’ అంటూ సాగే ఈ పాటను రాకేందుమౌళి రాయగా, హేషమ్ అబ్దుల్ వాహబ్ స్వరపరిచారు. చిన్మయి ఆలపించారు. ఫీల్‌గుడ్ లవ్‌సాంగ్‌గా ఈ పాట ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు.





# వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి... జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య.






**అక్షరకలం, సంగారెడ్డి ప్రతినిధి :**

సంగారెడ్డి పట్టణంలోని మహాత్మా జ్యోతిబా (బాలుర) సంక్షేమ వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి, వంటశాల, వంట సామగ్రి పరిశుభ్రతను తనిఖీ చేశారు. అలాగే విద్యార్థుల హాజరు, చదువు పురోగతి, అధ్యాపకుల హాజరు రిజిస్టర్లు, వసతి గృహ పరిసరాలు స్వయంగా పరిశీలించారు. వసతి గృహాలలో విద్యార్థులకు ప్రభుత్వం సకల సదుపాయాలు కల్పించిందని , నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు ప్రతి రోజు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు రాత్రి భోజనంలో అందించిన ఆహార పదార్థాలు మెనూకు అనుగుణంగా ఉన్నాయా అని పరిశీలించారు. భోజనం సక్రమంగా అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. వసతి గృహాలలో అందుబాటులో ఉన్న తాగునీరు, టాయిలెట్స్ తదితర సదుపాయాలు పరిశీలించారు . ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధనరాజ్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన నాదెండ్ల

### చౌకబియ్యం దుర్వినియోగం అరికడతామన్న మంత్రి



**విజయవాడ,**

ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని మంత్రి నాదెండంల మనోహర్ సోమవారం ప్రారంభించారు. విజయవాడ వరలక్ష్మీనగర్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చౌకబియ్యం దుర్వినియోగం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు- తెలిపారు. సాంకేతికత వినియోగంతో స్మార్ట్ రేషన్‌కార్డులు తయారు చేశాం. వీటిలో క్యూఆర్ కోడ్ పొందుపరిచాం. రేషన్ తీసుకోగానే కేంద్ర, జిల్లా కార్యాలయాలకు సమాచారం అందుతుంది. 9 జిల్లాల్లో ఇవాళ ఇంటింటికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం. 1.46 కోట్ల కుటుంబాలకు సెప్టెంబర్ 15 కల్లా కార్డులు అందిస్తాం అని అన్నారు. కొత్తవారికి, చిరునామా మార్చిన వారికి కూడా పంపిణీ చేస్తాం. భవిష్యత్తులో రేషన్ దుకాణాల ద్వారా గోధుమలూ అందజేస్తాం. డీలర్ల వద్ద ఉన్న ఈ-పోస్ యంత్రాలను ఆధునీకీకరిస్తున్నాం. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 29,797 రేషన్ దుకాణాలు ఉన్నాయి. ప్రజల అవసరాల దృష్ట్యా వీటి సంఖ్య పెంచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో సబ్ డిపోల ఏర్పాటు-కు కార్యాచరణ తయారు చేస్తున్నాం అని నాదెండ్ల మనోహర్ తెలిపారు.



# పర్యావరణ హిత మట్టి గణపతులనే పూజిద్దాం









### సమాచారశాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక

**హైదరాబాద్,**

పర్యావరణానికి హానిచేయని సహజంగా లభించే మట్టి విగ్రహాలతో వినాయకున్ని పూజించి పర్యావరణ పరిరక్షణ లో అందరు బాగస్వాములు కావాలని సమాచార పౌర సంభందాల శాఖ స్పెషల్ కమీషనర్ సి.హెచ్.ప్రియాంక కోరారు. సోమవారం సమాచార శాఖ కార్యాలయంలో ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను స్పెషల్ కమీషనర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, గణేష్ చతుర్థి పది రోజుల పాటు- జరిగే ముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు. రసాయనాలు, పి.ఓ.పి తో తయారు చేసిన గణపతి విగ్రహాలను వాడటం వలన పర్యావరణానికి హాని కలుగుతుందని, పి.ఓ.పి విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, ఈఒఊ రాధాకిషన్, డిప్యూటి డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫుడ్ ప్యాకెట్లపై ఎక్స్‌పైరీ డేట్ మార్చి అమ్మకాలు

### తెలుగువారు సహా 12 మందికి రెండేళ్ల జైలు

### శిక్షపడ్డవారిలో నిజామబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు

**నిజామాబాద్,**

బహ్రెయిన్‌లో కాలం చెల్లిన ఫుడ్ ప్యాకెట్లపై గడువు తేదీలను మార్చిన నేరంపై తెలుగువారితో సహా 12 మంది ప్రవాసీయులకు రెండేళ్ల జైలు శిక్ష పడింది. అలాగే దేశ బహిష్కరణ శిక్ష కూడా విధించారు. ఆహార భద్రతా ప్రమాణాలను గల్ఫ్ దేశాలన్ని ఖచ్చితంగా పాటిస్తూ ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తాయి. అయినా కొందరు వ్యాపారస్థులు అక్రమాలకు పాల్పడుతుంటారు. ఆ అక్రమాలు వెలుగులోకి వచ్చినపుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. అరబ్బు దేశానికి పని చేయడానికి వచ్చిన ఓ పంజాబ్ యువకుడు తను పని చేస్తున్న సంస్థలోని లొసుగులపై ఫిర్యాదు చేశాడు. దాంతో తెలుగువారితో సహా మరో 19 మంది జైలు పాలయ్యారు. బహ్రెయిన్ లోని ఒక ప్రముఖ ఆహార సామాగ్రి సరఫరా సంస్థలో పని చేస్తున్న తెలుగు వారితో సహా మొత్తం 19 మంది భారతీయులు ఫుడ్ ప్యాకెట్లపై గడువు తేదీలను మార్చిన నేరంపై రెండేళ్ల జైలు శిక్షను అనుభవించనున్నారు. వీరిలో తెలంగాణకు చెందిన వారున్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు, రాజన్న సిరిసిల్లా, జగిత్యాల జిల్లాలకు చెందిన ఒక్కొకరు చొప్పున మొత్తం అయిదుగురు తెలంగాణ ప్రవాసీయులకు బహ్రెయిన్ హైకోర్టు రెండేళ్ల జైలు శిక్షను ఖరారు చేసింది. ఒక యువకుడు కొద్ది కాలం క్రితం బహ్రెయిన్ లోని సదరు ఆహార సంస్థలో కార్మికుడిగా పని చేయడానికి వచ్చాడు. అయితే తాను ఆశించిన పని లభించకపోవడంతో ఆగ్రహం పెంచుకున్నాడు. ఆహార గిడ్డంగిలో ఆహార ప్యాకెట్లపై గడువు ముగింపు తేదీలను మారుస్తూ మోసాలకు పాల్పడుతున్నారని వీడియో రికార్డింగ్ చేసి నేరుగా బహ్రెయిన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు, వాణిజ్య, ఆరోగ్య శాఖ అధికారులు గిడ్డంగులపై దాడులు చేసి గడువు ముగిసిన 14 వేల వివిధ ఆహార ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 29 మందిని అరెస్ట్ చేసారు. విచారణ అనంతరం, ఏడుగురు భారతీయులను విడుదల చేశారు. స్థానికులయిన యాజమానులతో పాటు- మొత్తం 19 మంది భారతీయులకు జైలు శిక్షలు విధించారు. హై కోర్టుకు అప్పీలుకు వెళ్లినా ఫలితం లేకపోయింది. కాగా, తమ వలన కష్టాలు ఎదుర్కొంటు-న్న భారతీయ కార్మికులకు వీలయినంతగా సహాయం చేసేందుకు సదరు సంస్థ సిద్ధమైంది. స్వదేశంలోని వీరి కుటు-ంబాలకు కూడా ప్రతి నెలా ఆర్థిక సహాయం చేయడానికి కూడా ప్రయత్నిస్తున్నట్లు- సమాచారం. రెండేళ్ల జైలు శిక్ష అనంతరం ఈ కార్మికులను దేశం నుంచి బహిష్కరించాలని న్యాయస్థానం తీర్పునిచ్చింది.

# గాజువాకలో స్మార్ట్ కార్డులు పంపిణి చేసిన పల్లా

**విశాఖపట్నం**

స్మార్ట్ నాయకుడు నారా లోకేష్ అని.. స్మార్ట్‌గా ఆలోచిస్తున్నారని తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రశంసించారు. సోమవారం విశాఖపట్నంలోని కొత్త గాజువాక 66వ వార్డ్ కనితి రోడ్డులో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ఏపీ వ్యాప్తంగా చేపట్టామని చెప్పుకొచ్చారు. గత జగన్ ప్రభుత్వంలో రేషన్ కార్డుపై ఆ నాయకుడు బొమ్మలు వేసుకున్నారని ధ్వజమెత్తారు. రేషన్ కార్డులపై, భూముల పట్టాలపై రాజముద్ర ఉండాలి తప్పా నాయకుల బొమ్మలు ఉండకూడదని ఆకాంక్షించారు. లబ్ధిదారులు స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదవాడికి ఇచ్చిన రేషన్ సరుకులు వృథా చేయకూడదని కోరారు. రేషన్ సరుకులు పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని పల్లా శ్రీనివాసరావు సూచించారు. మరోవైపు.. క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డుల ముద్రణ కోసం ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ. 8 కోట్ల మంజూరుకు పరిపాలనా అనుమతులు జారీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కోటి 46 లక్షల 21 వేల 223 క్యూఆర్ ఆధారిత స్మార్ట్ కార్డుల తయారీ, పంపిణీకి నిధులు జారీ చేసింది. ఒక్కోస్మార్ట్ రేషన్ కార్డు తయారీకి రూ. 4. 66 ఖర్చు అవుతోందని ఆదేశాల్లో ప్రభుత్వం తెలిపింది. తదుపరి చర్యలు తీసుకోవాలని సివిల్ సప్÷-లాయీస్ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఉత్తర్వులను ఎక్స్ అఫిషియో కార్యదర్శి సౌరబ్ గౌర్ జారీ చేశారు.

# లక్ష్మీప్రసన్నను హింసించి చంపారు

### పోలీస్ స్టేషన్ ముందు కుటుంబీకుల ధర్నా

**ఖమ్మం,**

ఖమ్మం జిల్లా అశ్వారావుపేటలో సంచలనం సృష్టించిన వివాహిత లక్ష్మీప్రసన్న అనుమానాస్పద మృతి కేసులో కుటుంబం ఆందోళనకు దిగింది. తమ కుమార్తెను అల్లుడు నరేశ్ రెండేళ్లుగా గృహనిర్బంధం చేసి, హింసించి చంపారని ఆమె తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సోమవారం అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ఎదుట లక్ష్మీప్రసన్న బంధువులు ధర్నాకు దిగారు. ఆమె మరణానికి కారణమైన భర్తను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పీఎస్ ముందు ఆందోళన చేస్తుండటంతో రహదారిపై వాహనాలు స్తంభించిపోయాయి. నరేశ్‌తో వివాహ సమయంలో రెండెకరాల మామిడితోట, అర ఎకరం పొలంతోపాటు రూ.10 లక్షల నగదు, రూ.10 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలను కట్నంగా ఇచ్చామని లక్ష్మీప్రసన్న తల్లిదండ్రులు తెలిపారు. అశ్వారావుపేటకు వెళ్లిన ఏడాదిపాటు- తమ కుమార్తె మాట్లాడేది. రెండేళ్ల నుంచి ఆమెను చూపించలేదు, ఫోన్ చేసినా మాట్లాడనివ్వలేదు. మేము వెళ్లినా ఊర్లో లేదని ఏవేవో కారణాలు చెప్పి పంపించేవారు. ఆమెను గృహ నిర్బంధం చేసి ఆహారం పెట్టకుండా చంపేశారని వాపోయారు.

# నేడు మఖ్దూం భవన్‌కు సురవరం భౌతిక కాయం

### సురవరంకు దత్తాత్రేయ నివాళి

**హైదరాబాద**

శుక్రవారం కన్నుమూసిన సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి (83) భౌతికకాయాన్ని ఆదివారం ఉదయం 9 గంటలకు గచ్చిబౌలిలోని కేర్ హాస్పిటల్ నుంచి మఖ్దూం భవన్‌కు తరలించనున్నట్లు- సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. ప్రముఖులు, వివిధ పార్టీల నేతలు, ప్రజల సందర్శనార్థం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మఖ్దూం భవన్‌లో భౌతికకాయాన్ని ఉంచనున్నట్లు- తెలిపారు. అక్కడి నుంచి గాంధీ మెడికల్ కాలేజీ వరకు అంతిమ యాత్ర నిర్వహించనున్నట్లు- చెప్పారు. వైద్యవిద్యార్థుల పరిశోధన కోసం సాయంత్రం 5 గంటలకు సురవరం పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించనున్నట్లు- ఓ ప్రకటనలో తెలిపారు. ఇదిలావుంటే భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, లోక్‌సభ మాజీ సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల బండారు దత్తాత్రయ తీవ్ర సంతాపాన్ని తెలియజేసారు. సురవరం భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. విద్యార్థి నాయకునిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎదిగిన సురవరం సుధాకర్ రెడ్డి చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం అవిశ్రాంత పోరాటం చేశారని దత్తాత్రేయ కొనియాడారు. నల్గొండ లోక్‌సభ సభ్యునిగా పార్లమెంటు-లో చురు-కై-న పాత్ర పోషించి అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించారన్నారు. లోతైన జ్ఞానమున్న నాయకులని, నీతి నిజాయితీకి మారుపేరని పేర్కొన్నారు. సిద్ధాంత వైరుధ్యం ఉన్నప్పటికీ సురవరం సుధాకర్ రెడ్డి విమర్శలు సున్నితంగా చేసేవారని, అనేక విషయాలపై తనతో చర్చించి సమాధానం కూడా సూచించేవారని గుర్తుచేసుకున్నారు. తాను ఆహ్వానించినప్పుడు అనేక సార్లు 'అలై బలై' కార్యక్రమంలో పాలొన్నారన్నారు. మంచి మిత్రుడిని కోల్పోయానని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చాలని.. కష్ట సమయాన ఈ బాధను తట్టు-కోవాలని... కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు- దత్తాత్రేయ పేర్కొన్నారు.

# ఓట్ చోర్ ఆందోళన మూర్ఖత్వం

### అలా అయితే తెలంగాణలో ఎలా గెలిచారు

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,**

బిహార్ ఎన్నికల్లో మంచి వాతావరణం ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, ఆర్జేడీకి ఒక ఎజెండా అంటూ ఏమీ లేదని విమర్శించారు. రాహుల్‌గాంధీ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. ఆయన ఎందుకు ఆందోళన చేస్తున్నారో తెలియరకాంగ్రెస్ వారే గదరగోళానికి గురవుతున్నారని అన్నారు. ఓట్ చోరీ అయితే తెలంగాణ, కర్నాటకల్లో ఎలా విజయం సాధించారని అన్నారు. బిహార్‌లో ఇల్లీగల్ ఓట్లు- ఎక్కువ ఉన్నాయి. హైదరాబాద్‌లో డబుల్ ఓట్లు ఉన్నాయి.. ఇది దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచింది.. దొంగ ఓట్లతోనా? తీవ్రమైన నేరాల్లో ఉన్న సీఎం, మంత్రులు, కేంద్ర మంత్రులు రాజీనామా చేయాల్సిందే. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నాం.

# బుద్ధవనం సందర్శన అద్భుతమైన అనుభూతి..

## .....ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్

నాగార్జునసాగర్,ఆగస్టు 25: (అక్షర కలం )




నాగార్జునసాగర్ లో తెలంగాణ టూరిజం నిర్మించిన బుద్ధవనం సందర్శన అద్భుతమైన గొప్ప అనుభూతిని ఇస్తుందని ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ అన్నారు. సోమవారం నాగార్జునసాగర్ ను ఆయన సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునకొండ మ్యూజియాన్ని, నాగార్జునసాగర్ డ్యాం ను, బుద్ధవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం బుద్ధ చరితవనం, ధ్యానవనం,స్థూప వనాలను సందర్శించారు. అనంతరం మహాస్థూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగించారు. బుద్ధవనం విశేషాలు తెలిపే వీడియోని వీక్షించారు.. వీరికి బుద్ధవనం అధికారులు శాసన, రవిచంద్ర లు బుద్ధవనం విశేషాలను తెలియజేసి పంచశీల కండువాలతో సత్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ మాట్లాడుతూ బుద్ధవనం సందర్శన మానసిక ఆనందాన్ని ఇస్తుందని, మహా అద్భుతమైన అనుభూతిని అందజేసింది అన్నారు. అలనాటి మహాయాన బౌద్ధ సంప్రదాయాన్ని పునర్ సృష్టి చేయడం గొప్ప విషయమని ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వాన్ని, టూరిజాన్ని అభినందిస్తున్నామన్నారు. బుద్ధ వనంలోని శిల్పకళ పురాతన భారతీయ బౌద్ధ సంప్రదాయాన్ని గుర్తుకు చేస్తున్నాయన్నారు. వీరితోపాటు తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ సలహాదారులు పోసాని వెంకటేశ్వర్లు, విజిల్ మీడియా ప్రతినిధి సుభాకర్, డాక్టర్ జయకుమార్, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# కోతులు కుక్కల దాడుల నుంచి తమను కాపాడాలని స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ ...ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ విద్యార్థుల ర్యాలీ

ఆగస్టు 25- (అక్షర కలం) నాగార్జునసాగర్-

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ మరియు స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ విద్యార్థులు సమాచార హక్కు మానవ హక్కు లా సమితి ఆధ్వర్యంలో తమను కోతులు కుక్కల దాడుల నుంచి రక్షించాలంటూ హిల్ కాలనీ మెయిన్ బజార్ నుంచి ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసు మరియు నందికొండ మున్సిపాలిటి కార్యాలయం వరకు ర్యాలీ కార్యక్రమం నిర్వహించి నందికొండ మున్సిపల్ కమిషనర్ కు మరియు ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు మాట్లాడుతూ తాము స్కూలుకు వెళ్లి వచ్చే సమయాలలో కోతులు మరియు వీధి కుక్కలు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, తమ లంచ్ బాక్స్ లను ఎత్తుకెళ్తున్నాయని, కోతుల దాడిలో తమతోటి



విద్యార్థులు సైతం గాయాల పాలైన సంఘటనలు చాలా ఉన్నాయని స్టడీ అవర్స్ సమయంలో కూడా కోతుల భయంతో తాము చదువు మీద శ్రద్ధ వహించలేకపోతున్నామని తెలిపారు, తల్లిదండ్రులు తమ వెంట ఉంటే గాని స్కూలుకి వెళ్లలేని పరిస్థితి ఉందని ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమాచార హక్కు మానవ హక్కు లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కన్నె కంటి క్రాంతి కుమార్, శివ శంకరాచారి, నజీర్ పాషా, విజయ్, ఛత్రు నాయక్, దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గోరంట్ల శివరాం ప్రసాద్, జి బద్రి, ఏ శ్రీనివాస్ ,శ్రీను,రాజు తదితరులు పాల్గొన్నారు.

# నందికొండ మున్సిపాలిటీలో స్థానిక సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే



ఆగస్టు 25- (అక్షర కలం) నాగార్జునసాగర్-

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీ లో స్థానిక సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పెద్దవూర మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య మాట్లాడుతూ పైలాన్ కాలనీ ఎండి ట్రైబ్ క్వార్టర్స్ లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ సరిగా లేదని, ప్లాస్టిక్ కవర్ల పై నిషేధం అంతంత మాత్రమేనని, పారిశుద్ధ్య నిర్వహణలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రోజు చెత్త తీసుకు వెళ్లడానికి మున్సిపల్ వాహనాలు వీధుల్లోకి రావట్లేదని కుక్కల స్వైర విహారం అధికంగా ఉందని, పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో ప్రజలు రోగాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలలో కోతులు మరియు వీధి కుక్కలు బెడద అధికంగా ఉందని వీటి నిర్మూలనకు తగిన చర్యలు త్వరితగతిన తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు. సమస్యలపై స్పందించని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గోవింద్, ఆనంద్ పాల్, చుక్కా పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతిని పూజించాలి: కలెక్టర్

అక్షర కలం /ప్రతినిధి: సూర్యాపేట



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. వినాయక చవితి సందర్భంగా సూర్యాపేటలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.పర్యావరణ అనుకూల గణేష్ చతుర్థి కోసం ప్రత్యేకంగా రూపొందించిన మట్టి గణపతి విగ్రహాల పోస్టర్‌ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (%లూ%)తో తయారు చేసిన విగ్రహాలు నీటిలో కరగవు. ఇవి చెరువులు, సరస్సులు మరియు నదులను కలుషితం చేస్తాయి. మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణానికి హాని జరగదు. అంతేకాకుండా, మన సంప్రదాయాలను కూడా కాపాడబడతాయి" అని అన్నారు.మట్టి వినాయక విగ్రహాలను కొనుగోలు చేయడం, వాటిని పూజించడం మరియు చెరువులలో నిమజ్జనం చేయడం ద్వారా ప్రజలందరూ పర్యావరణాన్ని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. వై. శ్రీనివాస్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, వి.వి. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ అప్పారావు, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎల్. కిషన్, జిల్లా అటవీ అధికారి సతీష్, జిల్లా విద్యా అధికారి అశోక్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ డాక్టర్ ఎస్. పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి...

## వారం రోజులపాటు అన్ని గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ కింద శానిటేషన్ పనులు చేపట్టాలి..

## జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్...

సూర్యాపేట, ఆగస్టు :25 (అక్షర కలం )




త్రాగునీరు, శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లా నీరు మరియు పారిశుద్ధ్య మిషన్ కమిటీ (%బజాల%) సమావేశం జిల్లా కలెక్టర్ అండ్ కమిటీ చైర్మన్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా కలెక్టర్ తేజాస్ నంద లాల్ పవర్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్, త్రాగునీరు, పారిశుద్ధ్యం, హెల్త్, ఇనిస్టిట్యూషన్లో టాయిలెట్స్, తాగునీరు, శానిటేషన్, మిషన్ భగీరథ టాప్ కనెక్షన్స్ ప్రణాళిక తయారు చేయుట, వనమహోత్సవం గురించి కమిటీ సమావేశంలో చర్చించడం జరిగిందని, ప్రతి అధికారి తమకు సంబంధించిన పనులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా పంచాయతీ సిబ్బంది గ్రామాలలో వర్షాలు పడి తగ్గినందువలన సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందువలన దోమలు ఎక్కడ ఎక్కువ ఉన్నాయో అక్కడ స్పెషల్ డ్రైవ్ కింద వారం రోజులపాటు ఫాగింగ్, స్ప్రే మెషిన్ ద్వారా శానిటేషన్ పనులు చేపట్టాలని, ఆర్ డబ్ల్యుఎస్ వారు నీటిని టెస్టింగ్ ల్యాబ్ లకు పంపి పరీక్షలు జరిపించాలని, జిల్లా వైద్యాధికారి పీహెచ్సీలలో టాయిలెట్స్ ఏవిధంగా ఉన్నవి , ఎక్కడ అవసరం ఉన్నావో నివేదిక సమర్పించాలని, అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్స్ లేనందువలన అక్కడ కూడా టాయిలెట్స్ ఏర్పాటు చేయుటకు గాను ప్రతిపాదన సమర్పించాలని జిల్లా డిడబ్ల్యు అధికారికి సూచించారు. వన మహోత్సవంలో భాగంగా ఖాళీ ప్రదేశాలలో, ఇరిగేషన్ కాల్వ గట్ల మీద, ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్స్లో, రెసిడెన్షియల్ హాస్టల్స్ లో, పాఠశాలలో మొక్కలు నాటే విధంగా ఏర్పాటు చేయాలని అటవీ శాఖ అధికారికి కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు, డీఎఫ్ఓ సతీష్, డీఈఓ అశోక్, డిపిఓ యాదగిరి, ఎస్సీ కార్పొరేషన్ సంక్షేమ అధికారి దయానందరాణి తదితరులు పాల్గొన్నారు..

# విద్యతోపాటు విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలి.



చిట్యాల/ ఆగస్టు 25: అక్షర కలం (ప్రతినిధి)

విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో కూడా రాణించాలని జిల్లా విద్యాశాఖ ఫైనాన్స్ ఎకౌంట్స్ ఆఫీసర్ యోగేంద్రనాథ్ అన్నారు. సోమవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నల్గొండ వారి ఆధ్వర్యంలో మండలంలోని పెదకాపర్తి ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి టోర్నమెంట్ మరియు సెలెక్షన్ కార్యక్రమాన్ని ఆయన మండల విద్యాధికారి సైదా నాయక్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అండర్ 14, 17 స్థాయి విద్యార్థినీ విద్యార్థులకు కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్దకాపర్తి ప్రధానోపాధ్యాయులు పి. శ్రీధర్ మరియు ఉపాధ్యాయులు లూకెందర్ రెడ్డి, యశోదర రెడ్డి, కైలాష్, లచ్చి రెడ్డి, యాదగిరి రెడ్డి,రవీందర్, విజయలక్ష్మి, యుగంధర్ రెడ్డి, బ్రమ్మయ్య, శ్రీదేవి, రమణ, జానకి, గఫ్ఫార్, జోజి రాణి, శంబులింగం రాము చిట్యాల మండలం పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పితామహుడు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి...

అక్షర కలం నల్గొండ



సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. నల్లగొండలోని బీ. పీ. మండల్ విగ్రహానికి సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ పూలమాల వేసి నివాళి అర్పించారు. బీ.పీ.మండల్ బీసీ ల కోసం చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేఖల శ్రీహరి పాల్గొన్నారు.

# పురాతన బంగారు నాణేలు అమ్ముతం అని మోసం.

20 లక్షల దోచుకున్న నిందితులు.....

4 గురు నిందితులను అరెస్టు చేసిన చివ్వెంల పోలీసులు...

రూ.13.2 లక్షల నగదు స్వాధీం.

అక్షర కలం / ప్రతినిధి

సూర్యాపేట డివిజన్ డిఎస్పీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించిన సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్. %జ×% రాజశేఖర్, %వా×% మహేశ్వర్ ఉన్నారు.పురాతన బంగారు నాణేలు అమ్ముతామని నమ్మబలికి రూ.20 లక్షలు మోసపూరితంగా దోచుకున్న నలుగురు నిందితులను అరెస్ట్ చేసి వారివద్ద నుండి రూ.13.25 లక్షల నగదు మరియు ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు.

**కేసు వివరాలు:**

తుమ్మలపెంపహాడ్ గ్రామానికి చెందిన, దురాజుపల్లి గ్రమశివారులో హోటల్ నిర్వహిస్తున్న నిమ్మనగోటి వెంకటేశ్వర్లు అనే వ్యాపారిని నిందితులు %వూ%1పశుపుల గణేష్, %వూ%2 ఓర్సు చంటి ఇరువురు కలిసి పాత పరిచయం ఉన్న హోటల్ యజమాని వెంకటేశ్వర్లు వద్దకు వెళ్లి మా వద్ద పాత బంగారు నాణేలు ఉన్నాయి, తక్కువ ధరకు అమ్ముతాము అని 20 లక్షలకు బేరం కుదుర్చుకుని 10వ తేది రోజున రూ.5 లక్షల బయనాగా ఇచ్చాడు, మళ్ళీ మరునాడు రూ.15 లక్షల ఇచ్చాడు. డబ్బులు కట్టిన తర్వాతా నాణేల అడగగా ఇవ్వలేదు, విచిత్రమైన వీడియోలు పంపి గుర్తు తెలియని వ్యక్తులు మా వద్ద డబ్బు దోచుకెళ్లారు అని తెలిపినారు. మోసం గుర్తించిన హోటల్ యజమాని చివ్వెంల పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవగా అటెన్షన్ డైవర్షన్, బెదిరించి డబ్బు వసూలు చేసిన దానిపై చివ్వెంల %వూ% నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగినది. దర్యాప్తు లో భాగంగా ఈరోజు 4 గురు నిందితులను దురాజుపల్లి గ్రామ శివారులో అదుపులోకి తీసుకోవడం జరిగింది. వీరి నుండి రూ.13.25 లక్షల నగదు రికవరీ చేయడం జరిగినది. మొత్తం 9 మందిపై కేసు నమోదైంది వీరిలో నగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగినదని %ణూజూ% తెలిపినారు నిందితులు పురాతన కాలం నాటి కుండలో బంగారు నాణేలు లభించాయని అబద్ధపు కథను సృష్టించి, తక్కువ ధరకే వాటిని అమ్ముతామని నమ్మబలికారు. 10.08.2025 నాడు బాధితుడి నుండి రూ.5 లక్షలు, 11.08.2025 నాడు రూ.15 లక్షలు వసూలు చేశారు. అనంతరం రెండు కోళ్ళను కోసి వాటి రక్తంతో గాయాలున్నట్లుగా నకిలీ వీడియో తీసి బాధితుడికి పంపి, గుర్తు తెలియని వ్యక్తులు డబ్బులు దోచుకుపోయారని నమ్మబలికారు. అదనంగా భయపెట్టుతూ ఫోన్‌పే ద్వారా రూ.10,000/- వసూలు చేశారు. డబ్బు పంచుకున్న విధానం: పసుపుల గణేష్ %-% రూ.12.50 లక్షలు ఓర్సు చంటి %-% రూ.6.00 లక్షలు ముద్దంగుల వెంకన్న %-% రూ.1.00 లక్ష పసుపుల సత్యం %-% రూ.0.50 లక్ష స్వాధీనం చేసుకున్న సొమ్ము: పోలీసులు నిందితుల వద్ద నుండి గణేష్ వద్ద రూ.9.80 లక్షలు, చంటి వద్ద రూ.3.20 లక్షలు, వెంకన్న వద్ద రూ.25,000/-, అలాగే నకిలీ వీడియో తయారు చేయడానికి ఉపయోగించిన %ఎజశీ`%75 మొబైల్ ఫోన్ ను సాక్షుల సమక్షంలో పంచనామా ద్వారా స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల చర్య: ఈ ఆపరేషన్‌ను శ్రీ %ణూా% ప్రసన్న కుమార్ గారి ఆదేశాల మేరకు సూర్యాపేట రూరల్ సి.ఐ. గారి పర్యవేక్షణలో, చివ్వెంల పోలీసు స్టేషన్ ఎస్.ఐ. శ్రీ వి. మహేశ్వర్ గారు మరియు సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు. ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి: పురాతన నాణేలు, ఖజానా, త్వరగా డబ్బులు వస్తాయంటూ ఎవరైనా నమ్మబలికితే మోసపోవద్దు. ఇటువంటి అనుమానాస్పద ఆఫర్లు వచ్చినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి.



# ఎలుకల మందు తీసుకున్న యువకుడికి అరుదైన చికిత్స

– ప్రాణాలు కాపాడిన యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ బృందం






అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: ఎలుకల మందు తీసుకున్న యువకుడికి హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వైద్యులు అరుదైన చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోయశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ %డ% డయాబెటాలజిస్ట్ డాక్టర్ దిలీప్ కుమార్ సింగరాజు వివరాలు వెల్లడించారు. ఖమ్మం రూరల్ వెంకటాయపాలెం చెందిన 16 ఏళ్ల బాలుడు యలబత్తిని శ్రీ లక్షిత్ ఎలుకల మందు ( పసుపు భాస్వరం) విషాన్ని తీసుకున్నాడు . మొదట స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందాడు . అయితే కడుపు నొప్పి , వాంతులు , బలహీనమైన కాలేయ పనితీరు , కోగులోపతి , సెరిబ్రల్ ఎడెమాతో అతని పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. అలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు హైటెక్ సిటీ లో ఉన్న యశోద హాస్పిటల్ ను ఆశ్రయించారు . అధునాతన చికిత్స అవసరం అని తెలుసుకొని యశోద హాస్పిటల్స్‌లో ఉన్న ఇంటర్నల్ మెడిసిన్ , గ్యాస్ట్రో ఎంటరాలజీ , సైకియాట్రీ మరియు వాస్కులర్ సర్జరీలో నిపుణులతో సహా నిపుణుల బృందం పేషంట్ శ్రీ లక్షిత్‌ను ఐసియులో చేర్చారు . అతనికి క్రిటికల్ సపోర్టివ్ థెరపీ , యాంటీబయాటిక్స్ , హెపాటోప్రొటెక్టర్లు మరియు ఇంటెన్సివ్ మానిటరింగ్‌తో పాటు మూడు సెషన్ల హై-వాల్యూమ్ ప్లాస్మా ఎక్స్ఛేంజ్ (ప్లెక్స్) చేశారని పేర్కొన్నారు . ముఖ్యంగా పసుపు భాస్వరంతో ఎలుకల మందు చాలా ప్రమాదకరమైనది మరియు వెంటనే చికిత్స అందించకపోతే శరీరంలో బహుళ అవయవ వైఫల్యానికి దారితీస్తుందని అన్నారు . ప్లాస్మా మార్పిడి మరియు బహుళ విభాగ విధానం వంటి అధునాతన చికిత్సలు వెంటనే అందించడం యువ రోగి ప్రాణాలను కాపాడడంలో కీలకమైనవి . అతను బాగా కోలుకోవడం చూసి మేము సంతోషిస్తున్నాము అని అన్నారు . పూర్తి చికిత్స తర్వాత , అతని కాలేయ పనితీరు మరియు గడ్డకట్టే విధానం గణనీయంగా మెరుగుపడిందన్నారు . 2025 జూలై 29న అతను డిశ్చార్జ్ చేసామని అతనికి మానసిక చికిత్సతో పాటు కొన్ని కన్సల్టేషన్ తీసుకోవాలని డాక్టర్లు సూచించారు . అటువంటి విషపూరిత పదార్థాలను ప్రమాదవశాత్తు లేదా ఉద్దేశపూర్వకంగా తీసుకోవడంపై సరైన అవగాహన మరియు నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు . యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ క్రిటికల్ కేర్ మరియు అత్యవసర వైద్యంలో ము ం దం జలో ఉందని అత్యాధునిక సౌకర్యాలు మరియు సంక్లిష్ట వైద్య అత్యవసర పరిస్థితులకు 24 గంటలూ సంరక్షణ అందించే అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులు ఉన్నారన్నారు .

# పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను వారం రోజుల్లో పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట,ఆగస్టు: 25 (అక్షర కలం)

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల పరిష్కారం అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలను సమీక్షిస్తూ కొన్ని శాఖల్లో ఎక్కువ రోజుల నుండి ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయని, అలాంటి శాఖల అధికారులు వారం రోజుల్లో పెండింగ్ ఫిర్యాదులన్నింటినీ పరిష్కరించాలని, లేనట్లయితే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజావాణి ఫిర్యాదులతోపాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులు, ఇతర ఫిర్యాదులపై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధికారులు సమస్యల పరిష్కారం తో పాటు, ప్రభుత్వ పథకాల సక్రమ అమలుకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని, తనకు ప్రతిరోజు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. కాగా ఈ



సోమవారం భూములకు సంబంధించి 38 ఫిర్యాదులు, ఎంపీడీవోలకు 11, జిల్లా, ఇతర అధికారులకు 47 ఫిర్యాదులు ,మొత్తం 96 ఫిర్యాదులు వచ్చాయి .వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి జాప్యం లేకుండా వేగంగా పరిష్కరించినందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. అదనపు కలెక్టర్ పి. రాంబాబు, డిఆర్డిఓ వి వి.అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి ,జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు .



# కన్నుల పండుగగా...ఘనంగా కంచర్ల జన్మదిన వేడుకలు..













## గ్రామాల్లో కేక్ కటింగ్ లు ఆలయాల్లో పూజలు..

## పండుగ వాతావరణం.

## హాజరైన బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు..

## శాలువా కప్పి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

నల్లగొండ,ఆగస్టు : 25 (అక్షర కలం )

జెడ్పిమాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యులు, బడుగుల లింగయ్య యాదవ్, మాజీ శాసనసభ్యులు, గాదరి కిషోర్ కుమార్ నల్లమోతు భాస్కరరావు, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్ కుమార్, రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, చకిలం అనిల్ కుమార్, హుజూర్నగర్ పార్టీ ఇంచార్జ్ వంటెద్దు నరసింహారెడ్డి, కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు కటికం సత్తయ్య గౌడ్, చీర పంకజ్ యాదవ్ ల శుభాకాంక్షలు. వివిధ రకాల పండ్లతో తయారుచేసిన... గజమాలను.. క్రేన్ సహాయంతో.. కంచర్లకు.. అతిథులకు అలంకరణ. గిరిజనుల డాన్సులు, కోలాట బృందాల విన్యాసాలు,.. బ్యాండ్ మేళాలతో.. బాణాసంచా పేలుళ్లతో.. ఊగా స్వాగతం. కంచర్లపై అభిమానంతో వందలాదిగా తరలివచ్చిన.. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు.. వేదికపై మూడు గంటలకు పైగా.. ఓపికతో నిలబడి అందరి అభినందనలు అందుకున్న కంచర్ల. ఈ సాయంత్రం.. ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో, జిల్లా నాయకులతో కలిసి కెసిఆర్ ను కలిసే అవకాశం.. నేడు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గారి 52వ జన్మదిన సందర్భంగా... నల్లగొండ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే నాయకులు అభిమానులు కార్యకర్తలు.. వివిధవర్గాల సంఘాల నాయకులు.. కంచర్లను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. 10 గంటలకు తమ స్వగ్రామం.. ఉరుమడ్లలోని కార్యకర్తలు.. రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘన స్వాగతం పలికారు... పట్టణంలోని పలు వార్డులలో.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామపంచాయతీ / ఆవాస గ్రామాలలో.. కంచర్ల గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు.. అంత మర్రిగూడ బైపాస్ రోడ్ లో ఎల్లమ్మ గుడి లోనూ.. ప్రత్యేక పూజలు నిర్వహించారు... వందలాదిగా నాయకులు కార్యకర్తలు.. వెంటరాగా... వివిధ రకాల పండ్లతో ప్రత్యేకంగా తయారు చేయించిన.. భారీ గజమాలను క్రేను సహాయంతో... స్వామి వివేకానంద విగ్రహం వద్ద... కంచర్లకు..ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాయకులకు.. అలంకరించారు.. గిరిజన నృత్యాలతో... కోలాట బృందాల విన్యాసాలతో.. బ్యాండ్ మేళాలతో... భారీ ఎత్తున స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన... రక్తదాన శిబిరాన్ని.. మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి గారు మరియు మాజీ చైర్మన్లు మాజీ శాసనసభ్యులు.. ప్రారంభించారు.. అనంతరం... వేద పండితుల మంత్రోచ్ఛారణ ల మధ్య.. పూర్ణకుంభంతో వేదికపైకి తోడ్కొని ని వచ్చారు.. వేదికపై.. హిందూ, ముస్లిం, క్రైస్తవ.. మత పెద్దలు ప్రార్ధనలతో ఆశీర్వదించారు... భారీ ఎత్తున తరలివచ్చిన అభిమానులు కార్యకర్తల కరతాళ ధ్వనుల మధ్య.. మాజీ మంత్రి గుంటగండ్ల జగదీశ్ రెడ్డి గారు కేక్ కట్ చేసి.. కంచర్లకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం ముఖ్య అతిధులుగా వచ్చిన నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.. సుమారు మూడు గంటలకు పైగా... మూడు గంటలకు పైగా నిర్విరామంగా కార్యకర్తల నుండి నాయకుల నుండి అభినందనలు అందుకున్నారు... అభినందనలు తెలియజేసే సమయంలో.. కార్యకర్తలు అభిమానుల తీవ్ర వత్తిడి వల్ల, కొద్దిసేపు కంచర్ల సొమ్మసిల్లటంతో.. కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.. కొద్ది సపర్యలతో.. వెంటనే తేరుకొని తిరిగి యధావిధిగా నాయకుల నుండి అభినందనలు అందుకున్నారు. ఈ సాయంత్రం జిల్లా నాయకులతో కలిసి ఎర్రవెల్లి లోని ఫామ్ హౌస్ లో.. కెసిఆర్ గారిని కలిసి అవకాశం ఉన్నట్టు తెలియ వచ్చింది. పెద్ద ఎత్తున నియోజకవర్గం లోని ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానుల మధ్య, నియోజకవర్గ వ్యాప్తంగా, సందడిగా ఒక పండుగగా జరిగిన వేడుకల్లో.. నాయకులందరికీ నూతనోత్సాహం కలిగించినట్లయినది.. ఇంకా ఈ వేడుకలలో... మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి,రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, కంచనపల్లి రవీంద్రరావు, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎంపీపీ, ఎస్కే కరీం పాషా, నారబోయిన బిక్షం, మైనం శ్రీనివాస్ తుమ్మల లింగస్వామి, బొజ్జ వెంకన్న, లోడంగి గోవర్ధన్ పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి దేప వెంకట్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, కందుల లక్ష్మయ్య, బడుపుల శంకర్, జమాల్ ఖాద్రి, శంషుద్దీన్ అన్వర్, మహిళా నాయకులు, యాట జయప్రద రెడ్డి, వనపర్తి జ్యోతి, కోంద్రస్వరూప మర్రి రేణుక, కొప్పోలు విమలమ్మ, మాజీ సర్పంచ్ విజయ, కంచర్ల విజయ రెడ్డి.. ఝాన్సీ.. సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి సందీప్ రెడ్డి... జనార్ధన్ రావు రత్నగిరి శ్రీనివాస్ పెరికే యాదయ్య సూర మహేష్, దండంపెల్లి సత్తయ్య కంకణాల వెంకటరెడ్డి, పురుషోత్తం రెడ్డి, కడారి కృష్ణయ్య, శేఖర్ రెడ్డి, అలుగుబెల్లి నరసింహారెడ్డి, వనపర్తి నాగేశ్వరరావు, తో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ మిర్యాలగూడ ఆధ్వర్యంలో బీపీ మండల్ జయంతి ఘనంగా నివాళులు.

మిర్యాలగూడ /(అక్షర కలం) ప్రతినిధి:

భారత సామాజిక రాజకీయాలను కదిలించి, బీసీ లకు 27 శాతం రిజర్వేషన్లు సిఫార్సు చేసిన బీసీ ల ఆరాధ్యుడు బీసీ రిజర్వేషన్ సునామి బీపీ మండల్ శ్రీ బిందెశ్వరి ప్రసాద్ 107 వ జయంతి సందర్భంగ బీసీ జేఏసీ మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఘన జయంతి సందర్భంగా అన్ని సామాజిక కులాల వారు ఉద్యోగ సంఘాలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు... బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, సామాజికవేత్త డాక్టర్ రాజు, కో కన్వీనర్ దాసరాజు జయరాజు, మురళి యాదవ్, సామాజికవేత్త కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర నలమూలలలోని ప్రతి బీసీ కుల సంఘాలు సామాజిక ప్రజలు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆయనను స్మరించుకోవాల్సిన అవసరం ఉన్నది జ్యోతిబాపూలే భవనంకు సామాజికవేత్త డాక్టర్ రాజు గారు 10 కుర్చీలు బహుకరించడం జరిగినది అదేవిధంగా సామాజికవేత్తలు ఉద్యోగులు కుల సంఘాల వారు ఇంకా కుర్చీలు ఫర్నిచర్ బహుకరించే విధంగా ముందుకు రావాలని బీసీ జేఏసీ కోరడమైనది .. అదేవిధంగా ప్రభుత్వం బీసీలకు 42 శాతం స్థానిక ఎన్నికలలో అమలు చేస్తామన్న మాట ప్రకారం కట్టుబడి ఉండాలని బీసీ జేఏసీ నాయకులు ప్రకటన ద్వారా చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా చిరంజీవి, డివిజన్ యాదవ సంఘం అధ్యక్షుడు చి మట ఎర్రయ్యయాదవ్ ,పిన్నబోయిన శ్రీనివాస్, సిరి శాల శ్రీ నయ్య,అంజిబాబు, వజ్రగిరి అంజయ్య, ఎం.వి.ఆర్.రెడ్డి, సైదులు, తరి ఎల్లయ్య ,కృష్ణయ్య, కోలా కృష్ణ ,ఎస్పీ నాయుడు, సురేష్, మధు,కె.సురేష్ యాదవ్ ,అంజి యాదవ్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# జడ్.పి.హెచ్.ఎస్ ఎఫ్ఏసి హెచ్ఎమ్ అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టిన విద్యాశాఖ అధికారులు

చిట్యాల/ ఆగస్టు 25 : అక్షర కలం (ప్రతినిధి)

చిట్యాల జెడ్పిహెచ్ఎస్ ఎఫ్ఏసీ హెచ్ఎం గా విధులు నిర్వర్తించిన గోగికారి మాధవి పై వచ్చిన అవినీతి ఆరోపణల మీద సోమవారం విద్యాశాఖ అధికారులు విచారణ నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ ఫైనాన్స్ అకౌంట్ ఆఫీసర్ యోగేంద్రనాథ్, చిట్యాల మండల విద్యాధికారి సైదా నాయక్ ఆధ్వర్యంలో విచారణ చేశారు. విచారణలో భాగంగా వారు పాఠశాల ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఎఫ్ఏసి హెచ్ఎం గా విధులు నిర్వర్తించిన సమయంలో మాధవి పలు ఆరోపణలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా పీఎం శ్రీ నిధుల గోల్మాల్, అనుమతి లేకుండా పాఠశాలలో చెట్లు నరికివేత, పాఠశాలలోని ఫర్నిచర్ ను విక్రయించడం, ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఇష్టానుసారంగా పాఠశాలకు గైర్హాజర్ కావడం వంటి ఆరోపణలు చేస్తూ విద్యార్థి సంఘాల నిరసనలు, మీడియా ప్రత్యేక కథనాలు వెలువడడంతో విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు విచారణ నిర్వహించారు. సోమవారం ఆమె పాఠశాలకు గైర్హాజర్ కావడంతో మరుసటి రోజు ఆమెను కూడా విచారణ చేస్తామని విద్యాశాఖ అధికారులు తెలియజేశారు.



# గురుకులాలలో చదివిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటారు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్






**సూర్యాపేట, ఆగస్టు: 25 (అక్షర కలం )**

సోమవారం కోహన్స్ స్వచ్ఛంద సంస్థ 12 లక్షల రూపాయల విలువ చేసే 276 డ్యూయల్ డెస్క్ బెంచీలను చివ్వేముల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల మరియు కళాశాల కు వితరణ ఇవ్వగా ,ఆ కార్యక్రమానికి. కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటారని, అందరికన్నా చురుకుగా, బాధ్యతగా వ్యవహరిస్తారని, ఉదయం లేచిన దగ్గర్నుంచి మొదలు రాత్రి పడుకునే వరకు వారే తమ బాధ్యతలను స్వీకరిస్తారని అన్నారు. అందువల్ల భవిష్యత్తులో వీరు ఉన్నత స్థానంలో నిలుస్తారన్న నమ్మకం తనకు ఉందన్నారు. చివ్వేముల రెసిడెన్షియల్ పాఠశాలకు గత సంవత్సరం చిన్నచిన్న మరమ్మతులు చేయించడం జరిగిందని, ప్రస్తుతం టాయిలెట్స్ పైప్లైన్ నిర్మాణం ఇతర మరమతులకై రాష్ట్ర ప్రభుత్వం కోటి 16 లక్షలు రూపాయలను మంజూరు చేసిందని, టెక్నికల్ అనుమతి వచ్చిన వెంటనే పనులను ప్రారంభించి నాణ్యతతో పూర్తి చేయాలని ప్రిన్సిపాల్ ను, ఆర్ సి ఓలను ఆదేశించారు. పాఠశాలలో లైబ్రరీ ఏర్పాటు చేయాలన్న విద్యార్థుల కోరిక మేరకు ప్రణాళిక రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్సిఓను ఆదేశించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ చివ్వేముల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను రాష్ట్ర స్థాయిలో మోడల్ గా నిలపాలన్నదే తమ ధ్యేయమని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకులు సాధించి సూర్యాపేట జిల్లాకు గుర్తింపు తేవాలన్నారు. కోహన్స్ సంస్థ 12 లక్షల రూపాయలతో 276 డ్యూయల్ డెస్క్ బెంచీలు ఇవ్వడం పట్ల ఆయన వారిని అభినందించారు. పాఠశాలలో సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అడిగిన వెంటనే టాయిలెట్ అవుట్ లెట్ పైపులైను కు సుధాకర్ పివిసి సంస్థ 2 లక్షల రూపాయలు ఇచ్చేందుకు ముందుకు రావడం సంతోషమని అన్నారు. పాఠశాలలో త్వరలోనే ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు కానుందని, అలాగే స్ప్రెడ్ ఇండియా సహకారంతో త్వరలోనే పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్ప్రెడ్ ఇండియా ఫౌండర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ సి ఓ విద్యా రాణి, మాజీ కౌన్సిలర్, పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నరు.

# బాధితుల పిర్యాదులపై తక్షణ చర్యలు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



**నల్లగొండ :ఆగస్టు, 25 (అక్షర కలం )**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి గారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 48 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పి గారు తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి గారు తెలిపారు.

# "పల్లపు నరేష్" కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన - కాంగ్రెస్ నేత "చల్లా కృష్ణ"

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం నగరంలోని 59వ డివిజన్ దానవాయిగూడెంకు, చెందిన "పల్లపు నరేష్" ఇటీవల కాలంలో అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సలహామేరకు 59వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరులు లి"చల్లా కృష్ణ " మృతుల కుటుంబాని పరమర్శించారు , వారి మనస్సులో మనోదర్యాని నింపి సోమవారం"దశదిన కార్యక్రమానికి " తమ వంతు సాయంగా చల్లా కృష్ణ 5,000/ రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వారికి ఎల్లప్పుడూ అన్ని వేళల కాంగ్రెస్ పార్టీ తరుపున అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రంలో "చల్లా కృష్ణ" టీమ్ డివిజన్ నాయకులు బంధు మిత్రులు పాల్గొని నివాళులర్పించారు.



# నల్గొండలో కొత్త లాప్రోస్కోపీ యూనిట్ ప్రారంభం









**నల్గొండ,ఆగస్టు, 25( అక్షర కలం )**

కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్గొండ ప్రభుత్వ



సాధారణ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన లాప్రోస్కోపీ యూనిట్ ను , పద్మ విభూషణ్ డా. నాగేశ్వర్ రెడ్డి, డా. జివి రావుతో కలిసి రాష్ట్ర రహదారులు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ, అధునాతన వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి రావడమే లక్ష్యమని అందుకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే ఈ సదుపాయంను కల్పించడం జరిగింది అని అన్నారు

# కోదాడలో నాణ్యమైన విద్యా సదుపాయాలు కల్పించేందుకు పనులు వేగవంతం చేయాలి

## ..ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట, ఆగస్టు,25 (అక్షర కలం)**

ఆదివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కోదాడ లో కొత్తగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణంపై పురోగతిని సమీక్షించారు. నవోదయ విద్యాలయ సమితి (%చీఫూ%) రెండు సంవత్సరాల గడువులో నిర్మాణం పూర్తి చేయాలని నిర్ణయించినప్పటికీ, మంత్రి ఒకే సంవత్సరంలో పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మంత్రి క్యాంప్ ఆఫీస్‌లో జరిగిన ఈ సమావేశంలో భవన డిజైన్లు, ఆర్కిటెక్చరల్ లేఅవుట్లు తుది నిర్ణయాలు, నిర్మాణ కాలపట్టికల వేగవంతపై చర్చించారు. భవనాల ఎలివేషన్ నాణ్యమైన వాస్తు శిల్పం ప్రతిబింబించాలని, ప్రాంగణం విద్యార్థులకు ఆకర్షణీయంగా ఉండాలని మంత్రి తెలిపారు. మొత్తం 19.12 ఎకరాల స్థలాన్ని విద్యా భవనాలు, హాస్టళ్లు, సిబ్బంది నివాసాలు, వినోద వేదికల కోసం సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి భవన ప్రణాళికల్లో విద్యార్థులకు అనుకూలమైన మార్పులు చేయాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యం, భద్రత, శ్రేయస్సు దృష్ట్యా ప్రతి సౌకర్యం ఉండాలని అధికారులకు సూచించారు. ప్రతిష్ఠాత్మక జవహర్ నవోదయ విద్యాలయం, కోదాడలోని కెఆర్ఆర్ డిగ్రీ కాలేజీ సమీపంలో 19.12 ఎకరాల విస్తీర్ణంలో స్థాపించబడనుంది. కేంద్ర ప్రభుత్వం రూ.50 కోట్లను మంజూరు చేసింది. టెండర్లు కూడా ఫైనల్ అయ్యాయి. ఒక సంవత్సరం లోపల పాఠశాల ప్రారంభించేందుకు మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ లాజిస్టిక్ సపోర్ట్ అందిస్తున్నారని, అవసరమైన భూసమీకరణ,





సామగ్రి ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు జవహర్ నవోదయ విద్యాలయాలను 1986లో అప్పటి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ గ్రామీణ ప్రతిభావంతుల విద్యార్థులకు ఉచిత, నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రారంభించారని విద్యా మంత్రిత్వశాఖ పరిధిలోని నవోదయ విద్యాలయ సమితి వీటిని నిర్వహిస్తుందని దేశవ్యాప్తంగా 650కి పైగా పాఠశాలలు నడుస్తున్నాయని %జీచీఘా% పరీక్ష ద్వారా ఆరో తరగతి నుండి ప్రవేశాలు కల్పిస్తారు. జిల్లా కలెక్టర్ విద్యాలయ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా ఉంటారని. కోదాడ లో ఆరో తరగతి నుండి 12వ తరగతి వరకు సిలబస్‌లో ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య అందించబడుతుందని. ప్రతి సంవత్సరం 80 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తారని వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, షూస్, స్కూల్ బ్యాగులు, స్టేషనరీ ఉచితంగా అందజేయబడతాయని విద్యార్థులు మరియు సిబ్బందికి పూర్తి స్థాయి నివాస సదుపాయం ఉంటుందని తెలిపారు. పాఠశాల రోజువారీ కార్యక్రమంలో ఉదయం ప్రార్థనాసభ, విద్యా తరగతులు, మధ్యాహ్నం రీమిడియల్ సెషన్లు, సాయంత్రం పర్యవేక్షిత అధ్యయన సమయాలు ఉంటాయని విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధి లక్ష్యంగా ఈ షెడ్యూల్ రూపొందించబడిందని జిల్లా కలెక్టర్ అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి పాఠశాల నిర్మాణం సమర్థవంతంగా సాగేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ అభిజిత్ బెరా, ఖమ్మం ప్రిన్సిపల్ కే. శ్రీనివాసులు, %చీదీజజ% (హైదరాబాద్) డీజీఎం అబ్దుల్ రహీమ్ మరియు ఇతర సీనియర్ అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

# జిల్లాలో సీజనల్ వ్యాధులను అరికట్టాలి

## ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) డిమాండ్

**నల్లగొండ,ఆగస్టు :25 (అక్షర కలం )**

నల్గొండ జిల్లా వ్యాప్తంగా సీజనల్ వ్యాధుల నివారణ కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ హాస్పిటల్స్ లలో ఖాళీగా ఉన్న డాక్టర్, నర్స్ పోస్టులు భర్తీ చేయాలని, విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు మామిడోజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాకాలంలో డ్రైనేజీలు, మురికిగుంటలలో పారిశుధ్యం లోపించడంతో గ్రామాలలో ఈగలు, దోమలు, పందులు, విష సర్పాల బారినపడి అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 24 గంటల సర్వీసును నిర్వహించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల టెస్టులతో పాటు స్కానింగ్, ఎక్స్రే తదితర పరికరాలను ఏర్పాటు చేసి కుక్క కాటుకు, పాము కాటుకు ఎమర్జెన్సీ సేవలను అందించాలని, నిరంతరాయంగా అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్స్ లో డాక్టర్స్, నర్స్ పోస్టులను భర్తీ చేయాలని, గుండె, బ్రెయిన్, లివర్ ,లంగ్స్, కిడ్నీ లాంటి వ్యాధులకు పరికరాలను అందుబాటులో ఉంచాలని, అన్ని రకాల మందులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో పనిచేస్తూ ప్రైవేటు క్లినిక్లలో పనిచేస్తున్న ప్రభుత్వ వైద్యులను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ హాస్పిటల్స్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ప్రైవేట్ హాస్పిటల్ లో ఫీజుల పట్టికను ఏర్పాటు చేయాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. అర్హత లేని డాక్టర్స్ లను ప్రైవేటు యజమాన్యాలు నియమిస్తే వాటిని సీజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు బండారు వెంకన్న, అంబటి నరసయ్య, దాసరి నరసింహ, బి నగేష్, డి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# 39 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి..

అభినందించిన పోలీస్ ఖమ్మం కమిషనర్ సునీల్ దత్



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు నిర్వహించి నిరంతరంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందిన కానిస్టేబుళ్లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం పోలీస్ కమిషనర్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. ఖమ్మం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న 39 మంది పోలీసు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కలిపిస్తూ..22 మంది మహబూబాబాద్ జిల్లా,13 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఒకరు ఖమ్మం జిల్లాకు, ముగ్గురు ఇతర విభాగలకు కేటాయించి బదిలీ చేశారు. .

# ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

వినాయక చవితి సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.దేశ,విదేశాలలో ఉన్న హిందూ సమాజం ఘనంగా జరుపుకునే ఈ పర్వదినం సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు మన వంతు కృషి చేస్తూ గ్లోబల్ వార్మింగును పారదోలుదామని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు.కాలుష్యాన్ని తుద ముట్టించేందుకు పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలనే సదాశయంతో యువ కెరటాలు నిహాల్,అక్షిత్, రితేష్ రెడ్డిలు చేపట్టిన శుభకార్యం దిగ్విజయంగా ముందుకు సాగాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు.ఆధ్యాత్మిక చింతనతో పాటు పర్యావరణ పరిరక్షణ గాను నిహాల్,అక్షిత్, రితేష్ రెడ్డిలు %ష్ట్రజూం://ఎశీఎంష్ట్రంజూఱతీఱఖఱశ్రీఱఎ.ఱశీఎ-ా్యా% ను రూపొందించి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.వినాయక చవతి పండుగ సందర్భంగా ఈ యాప్ ద్వారా కేవలం 700 రూపాయలకే పూజకు అవసరమైన మట్టి గణపతితో పాటు కొబ్బరికాయలు,అగర్ బత్తీలు, పసుపు, కుంకుమ,పత్రి,హారతి కర్పూరం తదితర సామాగ్రి ఇళ్ల వద్దకే సరఫరా చేయడం మంచి కార్యమన్నారు.ఈ సేవల్ని ఉపయోగించుకోవడం ద్వారా వీరిని మరింత ప్రోత్సాహించాలని ఎంపీ రవిచంద్ర భక్తులను కోరారు.ఇంత మంచి దైవ కార్యాన్ని భక్తిప్రపత్తులతో చేస్తున్న యువ తేజాలు నిహాల్, అక్షిత్, రితేష్ రెడ్డిలకు ఎంపీ వద్దిరాజు శుభాభినందనలు తెలిపారు,తన దీవెనలు అందించారు.ఈ సందర్భంగా వారు ఎంపీ రవిచంద్రకు మట్టి గణపతిని అందించి శాలువాతో సత్కరించారు.

# అర్చక ఉద్యోగుల మలిదశ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గణేష్

**మంగపేట, ఆగస్టు 25 ( అక్షర కలం ) :**

అర్చక ఉద్యోగుల మలిదశ ( గ్రాంట్ ఇన్ ఎయిడ్ ) సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గొర్లపల్లి గణేష్ ( మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ సిబ్బంది )ఎన్నికయ్యారు. హైదరాబాదులోని బోలక్పూర్ భవాని శంకర దేవాలయ ప్రాంగణంలో సోమవారం రాష్ట్రంలోని అర్చక ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అర్చక ఉద్యోగుల మలిదశ (గ్రాంట్ ఇన్ ఎయిడ్) సాధన సమితి అనే నూతన సంఘాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. అర్చక ఉద్యోగుల మలిదశ ( గ్రాంట్ ఇన్ ఎయిడ్ ) సాధన సమితి రాష్ట్ర ఉద్యోగుల అధ్యక్షుడిగా దురిశెట్టి విద్యాసాగర్ ను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గొర్లపల్లి గణేష్ ( మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి



ఆలయ సిబ్బంది )ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర కమిటీని సభ్యులు ఘనంగా సన్మానించారు. అర్చక ఉద్యోగుల మలిదశ ( గ్రాంట్ ఇన్ ఎయిడ్ ) సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గణేష్ కు మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యతనివ్వాలి





## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ :ఆగస్టు, 25 (అక్షర కలం)**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులను సమర్పిస్తారని, అధికారులు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే అందుకు గల కారణాలను ఫిర్యాదు దారుకు తెలియజేయాలని చెప్పారు. ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం వల్ల ఫిర్యాదుదారులకు మేలు జరుగుతుందని అన్నారు.జిల్లా స్థాయిలో పరిష్కారం కాని వాటిని పై స్థాయికి పంపించాలని, ఆ విషయాన్ని ఫిర్యాదుదారుకు తెలియజేయాలని చెప్పారు. ప్రజావాణి ఫిర్యాదులతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను కూడా సకాలంలో పరిష్కరించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎక్కడ జాప్యం చేయొద్దని, జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఇదే వరవడిని కొనసాగించాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం 85 ఫిర్యాదులు రాగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 50, ఇతర శాఖలకు సంబంధించి 35 పీర్యాదులు వచ్చాయి. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

# రైతాంగానికి అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి: సీపీఎం



**నల్లగొండ, ఆగస్టు :25 (అక్షర కలం )**

రైతాంగానికి అవసరమైన యూరియాను అందించి పంట పొలాలను రక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు ఈరోజు నల్లగొండ మండల ఏవో శ్రీనివాస్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కావలసినంత యూరియా సరఫరా చేయక వివక్ష చూపుతోందని, నెలరోజులుగా నాట్లు వేసిన రైతులు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.సొసైటీలకు వచ్చిన యూరియాను అధికార పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు స్వాధీనం చేసుకుంటున్నారని,మార్కెట్లో యూరియా బ్లాక్ మార్కెట్ ద్వారా అధిక ధరలకు విక్రయమవుతోందనిఆరోపించారు పైగా రైతులను పురుగు మందులు బలవంతంగా కొనాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలపై వివక్ష చూపుతోందని, తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం పోరాడాలని వారు డిమాండ్ చేశారు. ఖరీఫ్కు ముందు యూరియా స్టాక్ సరిపడా ఉందని అధికారులు చెప్పినా, ఇప్పుడు అది ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. అక్రమ నిల్వలు చేస్తున్న దళారులు, వ్యాపారస్తులపై తనిఖీలు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ మండల కార్యదర్శి నడపరాజు సైదులు మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ కొండ వెంకన్న మానుపాటి ఎల్లయ్య కుడుతాల భూపాలు వెంకన్న నరసింహ రాములు తదితరులు.

# రహదారుల వెంబడి విపరీతంగా పెరిగిన చెట్లు.... రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశాను సారం చెట్లు తొలగింపు.

**అక్షర కలం,కొండమల్లేపల్లి.**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని చెన్నమనేని పల్లిలోని రామావత్ తండా నుండి జెటావత్ తండా సుమారు 0.5%ఎఎ% మీటర్ మరియు చెన్నంనేని పల్లి నుండి జెటావత్ తండా వరకు సుమారు 1.5%ఎఎ% వరకు రహదారుల వెంబడి రాక పోకలకు ఇబ్బందిగా చెట్లు విపరీతంగా పెరిగి రైతులకు,మూగ జీవాలు, వాహనాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు....ఈ విషయాన్ని స్థానిక నాయకులు మైనంపాటి అశ్విన్ రెడ్డి మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ద్రుష్టి కి తీసుకు వెళ్లగా వారు వెంటనే స్పందించి దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆదేశాను సారం స్వంత ఖర్చులతో జేసీబీ సహాయంతో చెట్లు పీకించి చదును చేశారు. అందుకు తండా వాసులు సమస్యను త్వరిత గతిన పూర్తి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



# భవిష్యత్ అంతా నానో టెక్నాలజీదే...

**నల్లగొండ: ఆగస్టు, 25( అక్షర కలం )**

భవిష్యత్ అంతా నానో టెక్నాలజీదేనని హైదరాబాద్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీకి చెందిన ప్రొఫెసర్ టి. రాధాకృష్ణన్ అన్నారు. సోమవారం పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో జీవశాస్త్రాల విభాగాల ఆధ్వర్యంలో "సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు -జీవాశాస్త్రాల పాత్ర" అనే అంశంపై జాతీయ సదస్సును జరిగింది. ఈ సదస్సులో హైదరాబాద్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీకి చెందిన ప్రొఫెసర్ టి. పి. రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా పాల్గొని సదస్సు సావనీర్ ను ఆవిష్కరించారు. అనంతరం "నానోమెటీరియల్స్ అండ్ ది కెమిస్ట్రీ కనెక్షన్" అనే అంశంపై మాట్లాడారు. తన ప్రసంగంలో, ప్రొఫెసర్ రాధాకృష్ణన్ నానోటెక్నాలజీ యొక్క







ప్రయాణాన్ని వివరించారు. దీని మూలాలను వూట్జ్ స్టీల్, లైకర్గస్ చాలిస్ వంటి ప్రాచీన ఆవిష్కరణల నుండి నేటి ఆధునిక నానోసైన్స్ మరియు టెక్నాలజీ వరకు ఆయన వివరించారు. "పరిమాణం ముఖ్యమైనది" అని ఆయన ఉద్ఘాటించారు, ఎందుకంటే పదార్థాల లక్షణాలు నానోస్థాయిలో గణనీయంగా మారుతాయి. స్కానింగ్ ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీ (%ాజువీ%), వంటి అధునాతన పరికరాలు అదృశ్య నానో ప్రపంచాన్ని అన్వేషించడానికి మార్గాలని ఆయన పేర్కొన్నారు. నానోపార్టికల్స్ సంశ్లేషణలో రసాయన శాస్త్రం యొక్క అనుసంధానం, నానోకాంపోజిట్ల అభివృద్ధి, మరియు ఉత్ప్రేరకం, సెన్సార్లు, ఆరోగ్య సంరక్షణ, మరియు స్థిరమైన ఇంధన పరిష్కారాలలో వాటి విస్తృత శ్రేణి అనువర్తనాలపై కూడా వివరించారు. ఈ అత్యాధునిక అనువర్తనాలు ఐక్యరాజ్యసమితి స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలతో నేరుగా అనుసంధానించబడి ఉన్నాయని, తద్వారా నానోటెక్నాలజీ స్థిరమైన పురోగతికి ఒక శక్తివంతమైన సాధనంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. అంతకుముందు ప్రారంభ సమావేశంలో సభాధ్యక్షులు డా. సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ ఫ్యాకల్టీ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ను అభినందించారు. సదస్సు సంచాలకులు డా. ఎం. అనిల్ కుమార్ సదస్సు లక్ష్యాలను వివరిస్తూ ఈ సదస్సు పరిశోధకులకు, అధ్యాపకులకు, మరియు విద్యార్థులకు అర్థవంతమైన విద్యా అవగాహనకు వేదికగా నిలుస్తుందని అన్నారు. నానోమెటీరియల్స్ మరియు స్థిరమైన అభివృద్ధి రంగంలో మరింత ఆవిష్కరణలకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. తరువాత హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రసాయనశాస్త్ర విభాగం ప్రొఫెసర్ డా. రామాచారి స్థిరమైన అభివృద్ధికి జీవశాస్త్రాల పాత్ర మీద మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. అంతటి శ్రీనివాస్, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా. రవికుమార్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. ప్రసన్నకుమార్, బి. నాగరాజు, డా. బొజ్జ అనిల్ కుమార్, డా. జ్యోత్స్న, అధ్యాపకులు శివరాణి, డా. వెల్దండి శ్రీధర్, డా. భాగ్యలక్ష్మి, డా. మల్లేశం, సుధాకర్, డా. మునిస్వామి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955